
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
గురువారం 31 ఆగస్టు 2017





ఫుట్‌పాత్ పై ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు

ఆరోగ్యం కోసం వ్యాయామం తప్పనిసరి

- సిద్దిపేటలోని జగ్జీవన్‌చౌరస్తాలో ఉచిత ఓపెన్ జిమ్ ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు
- సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

3



మాట్లాడుతున్న ప్రొఫెసర్ తనీజా

10 లో

కళాశాల పరిస్థితులపై యూజీసీకి నివేదిక అందజేస్తాం

- న్యాక్ పీర్ టీం చైర్మన్ ప్రొఫెసర్ ఎన్‌కె.తనీజా
- సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిశీలన

11

'కొండపోచమ్మా' నీవే దిక్కు!

- రైతు పేరిట అప్పులు- బ్యాంకర్ల తిప్పలు

కరీంనగర్ రీజియన్‌లోకి హుస్నాబాద్ ఆర్టీసీ డిపో?

- త్వరలో వెలువడనున్న ఉత్తర్వులు!

5

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చేపడుతున్న మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) టీకాకు హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో సిరంజీల కొరత ఏర్పడింది. ఫలితంగా బుధవారం పలుపాఠశాలల్లో విద్యార్థులకు టీకా వేయలేదు. మళ్లీ సిరంజీలు వస్తే గానీ టీకాల కార్యక్రమం మొదలు కాని పరిస్థితి ఏర్పడింది.

- హుస్నాబాద్



టీకాల కోసం హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన చంటి పిల్లల తల్లులు

సిరంజీలు కావలెను





- 'ఎంఆర్' టీకాలకు సిరంజీల కొరత
- హుస్నాబాద్ ఆసుపత్రిలో ఐపీవీ, డీపీటీ వ్యాక్సిన్లు కరువు
- మందులు కరీంనగర్ నుంచి, వ్యాక్సిన్లు సంగారెడ్డి నుంచి రాక
- అందుబాటులో ఉండని సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న చిన్నారులు

5

విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం

- ఎంతో కాలంగా వస్తున్న విధానానికి స్వస్తి
- జూన్ 1 నుంచే పాఠశాలలు
- ఏప్రిల్ 12 వరకు విద్యాసంవత్సరం
- ఐచ్ఛిక సెలవుల పేరుతో ఉన్నత పాఠశాలల మూతకు స్వస్తి
- ఐచ్ఛికం వ్యక్తిగతం..
- ఒంటి పూటకు టాటా

4



(ఫైల్)

మిషన్ భగీరథ భేష్



- మా రాష్ట్రంలో ఇలాంటి పథకాన్ని చేపడతాం..
- మానవ జీవకోటికి నీరే ప్రాణాధారం
- కొనియాడిన మధ్యప్రదేశ్ ఇంజనీర్ల బృందం
- మిషన్ భగీరథ కోమటిబండ సంప్‌హౌజ్ పరిశీలన

10 లో

మిషన్ భగీరథ పైలన్ వద్ద మధ్యప్రదేశ్ ఇంజనీర్ల బృందం

ఇంటర్వ్యూ



గడువులోగా గొర్రెల పంపిణి పూర్తి చేస్తాం

● జిల్లా పశువైద్యాధికారి అశోక్‌కుమార్

మెదక్ రూరల్ : జిల్లాలో గొర్రెల పంపిణీ గడువులోగా పూర్తి చేస్తామని, ఇప్పటి వరకు 20 శాతం పంపిణీ చేశామని, వచ్చే మార్చి నాటికి లక్ష్యం మేరకు లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ అందజేస్తామని జిల్లా పశువైద్యాధికారి అశోక్ కుమార్ 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో తెలిపారు.

జిల్లాలో ఎన్ని గొర్రెల యూనిట్లు ఉన్నాయి ?

జిల్లాలో 1,0140 గొర్రెల యూనిట్లను ఈ సంవత్సరం పంపిణి చేయాల్సి ఉంది. ఇప్పటివరకు 2,050 యూనిట్ల పంపిణీ పూర్తియింది. మిగతా వాటిని కూడా అనుకున్న గడువు వరకు అందజేస్తాం.

లబ్ధిదారులకు అందించడంలో ఆలస్యం జరుగుతుంది కదా ?

గొర్రెల పంపిణీలో ఎలాంటి ఆలస్యం జరగడంలేదు. డిసెంబర్ వరకు గడువు అని భావిస్తున్నారు. వచ్చే సంవత్సరం మార్చి వరకు పంపిణీ చేయాల్సి ఉంది. ఇంకా సమయం ఉండడం వల్ల నిర్దేశించిన గడువు వరకు లబ్ధిదారులకు యూనిట్లను అందజేస్తాం.

రీ సైక్లింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ?

గొర్రెలను లబ్ధిదారులకు అందించడంలో పక్కా నిబంధనలను అమలు చేస్తున్నాం. మండలస్థాయి అధికారుల సమక్షంలోనే కొనుగోలు చేసి అందజేస్తున్నాం. కొన్ని సంఘటనల వల్ల ఈ ఆరోపణలు పుడుతున్నాయి. జిల్లాలో ఎక్కడ అక్రమాలకు తావు లేకుండా పంపిణి చేస్తున్నాం.

జిల్లాలో పశువైద్యుల కొరత ఉంది కదా ?

గతంలోనే ప్రభుత్వానికి ఖాళీలపై నివేదిక అందజేశాం. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీ ద్వారా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే అందులోంచి మెదక్ జిల్లాకు 20 మంది పశువైద్యాధికారులను నియమించనుంది. దీంతో జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులుభర్తీ అవుతాయి.

జిల్లాలో వెటర్నరీ మొబైల్ వాహనాలు ఎన్ని ఉన్నాయి ?

జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు రెండు వెటర్నరీ మొబైల్ వాహనాలు మంజూరయ్యాయి. త్వరలోనే సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో ఈ వాహనాలు పశువులకు వైద్యం అందించనున్నాయి.



సిద్దిపేటలోని ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రం

ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు.. ..కార్మికులు చిత్తు

● అందని కనీస వేతనాలు

● సతమతమవుతున్న కార్మికులు

సిద్దిపేట టౌన్ : కనీస వేతనాలు లేకపోవడంతో విద్యుత్ శాఖలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కార్మికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ వారిని పట్టించుకోవడం లేదు. 24 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో వారు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారు. కానీ ట్రాన్స్‌పార్మర్లను మరమ్మతు చేస్తున్నా కార్మికులను మాత్రం పట్టించుకోకపోవడంతో వారు ఇటీవలే సమ్మెకు దిగారు. ఈ నెల 2 నుంచి ప్రారంభమైన సమ్మె 22 వరకు సాగింది.

సిద్దిపేట జిల్లాలో ఆరు మరమ్మతు షెడ్లు

జిల్లాలో 6 విద్యుత్ మరమ్మతు షెడ్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో 16 ఉండేవి. సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, బెజ్జంకి, తొక్కాపూర్, ముస్త్యాలా, ముస్తాబాద్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు సెంటర్లున్నాయి. ఈ 6 షెడ్లలో సుమారు 70 మంది విద్యుత్ మరమ్మతు కార్మికులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం సూపర్‌వైజర్‌కు రూ.8000 చెల్లిస్తున్నారు. ఎల్‌వీ వైండింగ్ చేసే కార్మికులుకు, హెవీ వైండింగ్ చేసే వారికి రూ.7500, అసెంబ్లింగ్ కార్మికులకు రూ.6500, ట్యాగింగ్ చేసే కార్మికులకు రూ.5000, హెల్పర్లకు రూ.4500 చెల్లిస్తున్నారు. గతంలో వీరికి రూ.5000 మాత్రమే చెల్లించేవారు. దీంతో కార్మికులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు.

డిమాండ్లు

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఈఎస్‌ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలను కల్పించాలి
- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- కాంట్రాక్ట్ పద్ధతిని వెంటనే తొలగించాలి
- పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలి
- క్యాజువల్ లీవులను ఇవ్వాలి
- సమ్మె కాలంలో జీతాన్ని చెల్లించాలి



రెండు నెలల్లో సమస్యను పరిష్కరించాలి

రెండు నెలల్లో సమస్యను పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతాం. సీఎండీ ప్రభాకర్ సారు సమ్మె విరమించాలని, సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. సారు చెప్పిన ప్రకారం సమ్మెను విరమించాం. పరిష్కరించకపోతే మళ్లీ సైరన్ మోగిస్తాం.

- వెంకన్న,
ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



పిల్లలను పెంచడం కష్టంగా ఉంది.



చాలీచాలని వేతనాలతో మా పిల్లలను పోషించుకోవడం కష్టంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలపై దృష్టి సారించాలి. ఆపరేటర్లను రెగ్యులర్ చేసినట్లుగానే మమ్మల్ని రెగ్యులర్ చేయాలి. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తాం.

- నిరుడి ఎల్లం, అసెంబ్లర్

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఉద్యోగ భద్రత కల్పించాలి. వేతనాలను వెంటనే పెంచాలి. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించి మా కుటుంబాలను ఆదుకోవాలి. చాలీచాలనీ వేతనాలతో ఇళ్లు గడవడం లేదు. సీఎం కేసీఆర్ సారు మా బాధలను పట్టించుకోవాలి.

- విఠల్, వైండింగ్ కార్మికుడు

24 ఏళ్లుగా పనిచేస్తున్నాను



24 ఏళ్లుగా పనిచేస్తున్నాను. మమ్మల్ని వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్యను పరిష్కరించకపోవడం దారుణం.

- రాజు, ట్యాగింగ్ కార్మికుడు

సెర్ప్‌లో హెచ్‌ఆర్ పాలసీని వర్తింపజేయాలి

● మండల సమాఖ్య అకౌంటెంట్ ఆపరేటర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్

ఉద్యోగపర్వం



మెదక్ అర్బన్: ఉద్యోగ భద్రత కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) మండల సమాఖ్యలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనం రూ.18 వేలు చెల్లించి అందరికీ ఉద్యోగ భద్రతను కల్పించాలి. మండల సమాఖ్యలోనే పనిచేస్తున్న ఏపీఎంలు, సీసీలకు సెర్ఫ్ ద్వారా వేతనాలు అందుతుండగా, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లకు మాత్రం మండల సమాఖ్య నుంచి జీతాలను చెల్లిస్తున్నారన్నారు. 12 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నాం. సెర్ఫ్‌లో హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలి. ఆరోగ్య భద్రత, బీమా కల్పించడంతో పాటు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి. మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలి. క్యాడర్ ఫిక్స్ చేసి జాబ్‌చార్ట్‌ను ఏర్పాటు చేసి పని ఒత్తిడిని తగ్గించాలి. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అమ్మ వారికి కుంకుమార్చనతో సౌభాగ్యం

● చిట్కుల్ చాముండేశ్వరీ ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్‌శర్మ

భక్తి





చిలప్‌చెడ్: మెదక్ జిల్లా చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ దగ్గర మంజీర నది సమీపంలో వెలిసిన చాముండేశ్వరీ అమ్మవారి ఆలయం దక్షిణ భారతదేశంలోనే రెండో అతిపెద్ద దేవాలయంగా పేరుగాంచింది. ఈ ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన చేయడం వల్ల ఆ కుటుంబానికి ఏ కష్టం లేకుండా సుఖసంతోషాలతో ఉంటుందన్న విశ్వాసం. అందువల్ల ఈ ఆలయం ప్రత్యేకంగా కుంకుమార్చనలకు ప్రతీకగా నిలిస్తోంది. శుక్రవారం, సెలవు రోజైన ఆదివారం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. ముఖ్యంగా శ్రావణమాసంలో ఈ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి కుంకుమార్చన చేస్తుంటారు. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి భక్తులు ఇక్కడకు విచ్చేస్తుంటారు. ఈ ఆలయంలో కుంకుమార్చనతో పాటు అమ్మవారికి ఓడిబియ్యం పోయడం వల్ల సిరిసంపదలు కల్గుతాయని భక్తుల నమ్మకం.

వ్యాయామం కోసం ఉచిత ఓపెన్ జిమ్

• నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్

సిద్ది పేట కల్చరల్: ఆరోగ్యం కోసం కొందరు రక రకాల వ్యాయామాలు చేస్తుండగా, మరికొందరు తమ శరీరాకృతిని మెరుగుపరుచుకునేందుకు జిమ్‌లను ఆశ్రయిస్తున్నారు. వాకింగ్ చేస్తున్న వారి కోసం సిద్దిపేట పట్టణంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద సామాజిక సేవలో భాగంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూజల వెంకటేశ్వర్ రావు రూ.3 లక్షలు వెచ్చించి ఉచిత ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఫిట్‌నెస్ పెంచుకునేందుకు సైక్లింగ్‌తో పాటు ఇతర పరికరాలను దీనిలో ఏర్పాటు చేశారు. వాకింగ్ ట్రాక్‌పై ఈ ఓపెన్ జిమ్‌ను నేడు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఓపెన్ జిమ్ ప్రారంభమవుతుండటంతో వ్యాయామం కోసం వచ్చే వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు

సామాజిక సేవలో భాగంగానే జిమ్



పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గాన ఉదయం వాకింగ్ కోసం చాలా మంది వస్తుంటారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి పొన్నాల వరకు ఆహ్లాద కరమైన వాతావరణంలో ప్రజలు వ్యాయామం చేస్తున్నారు. వారి కోసం సామాజిక సేవలో భాగంగానే ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నా.

– పూజల వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మృతిచెందిన సయ్యద్ ఖాసిం

ములుగు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగింది. ములుగు మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఖాసిం(60), తన సొంత పనుల నిమిత్తం రాజీవ్ రహదారి దాటు తుండగా ప్రజ్ఞా పూర్ నుంచి వేగంగా వచ్చిన ద్వి చక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సయ్యద్ ఖాసీం అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయమై ములుగు ఎస్ఐ శ్రీశైలం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రోడ్డు ప్రమాదానికి మండల కేంద్రంలోని రాజీవ్ రాహదారిపై వీధి దీపాలు లేకపోవడమే కారణమని ఆరోపిస్తూ గ్రామస్తులు ధర్నాకు దిగారు. దీంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. ఈ ట్రాఫిక్‌లో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ఇరుక్కుపోయారు.

బైక్‌పై వెళ్తూ కిందపడి యువకుడి మృతి

రాయపోల్: మండల కేంద్రమైన రాయపోల్‌లో ఓ యువకుడు బైక్‌పై వెళ్తూ కిందపడి మృతిచెందాడు. మంగళవారం సాయంత్రం రాయపోల్‌కు చెందిన దుడుకు సంతోష్(29), పొలం నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో అకస్మాత్తుగా కిందపడి మృతిచెందాడు. సంతోష్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

నేడు నంగునూరులో మంత్రి హరీశ్ పర్యటన

నంగునూరు: నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు నేడు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు రానున్నారని ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం ముండ్రాయిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన, వెంకటాపూర్‌లో పంచాయతీ భవన నిర్మాణం, సీసీ రోడ్లు, రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమి పూజ, నర్మేటలో గ్రామ పంచాయతీ నూతన భవనం, శాలివాహన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, పాలశాలలో అదనపు తరగతులు, అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవం, ఖైసంపల్లిలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ నిర్మాణం తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

అక్కన్నపేట: మండలంలోని గుడాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన సింగిరెడ్డి రాంరెడ్డి అనే రైతుకు చెందిన గేదె విద్యుత్ షాక్‌తో బుధవారం మృతి చెందింది. సుమారు 70వేల విలువగల గేదె మృతిచెందడంతో ఆర్థికంగా నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరాడు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

సిద్ది పేట రూరల్: స్థానిక ఎస్ఎంఎస్ జూనియర్ కళాశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వివరాల కోసం కళాశాలలో గాని, 9030878524, 9492912988 నంబర్లలోగాని సంప్రదించవచ్చని సూచించారు.

నేడు డయల్ యువర్ డీఎం

సిద్ది పేట రూరల్: ఈరోజు ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు, సలహాలను 99592262 నంబరుకు డయల్ చేసి తెలపాలని సూచించారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

జిన్నారం: విద్యుదాఘాతంతో ఓ కాంట్రాక్టు కార్మికుడు మరణించిన ఘటన గడ్డపోతారంలో జరిగింది. బుధవారం గడ్డపోతారం అరబిందో పరిశ్రమ వద్ద ఫ్యాబ్రికేషన్ పనులు నిర్వహిస్తూ విద్యుత్ షాక్ తగిలి జోగేందర్ ప్రసాద్(44) అనే కార్మికుడు గాయపడ్డాడు. పరిశ్రమకు ఎదురుగా ఉన్న ఈటీపీ షెడ్డులో ఫ్యాబ్రికేషన్ పనులు జరుగుతుండగా ఘటన జరిగింది.

డబ్బు అపహరించిన వారి జాడేది?

సీసీ కెమెరాల ఫుటేజీలో నిక్షిప్తం.. క్షుణ్ణంగా కనిపించకపోవడంపై ఉత్కంఠ



బాధితుడు లక్ష్మారెడ్డి దంపతులు

చేర్యాల: ఇటీవల చేర్యాల పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో చోరీకి పాల్పడిందెవరన్న విషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. సీసీటీవీ కెమెరా పుటేజీలో నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు అపహరణకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణకు రావడంతో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. మద్దూరు మండలం భైరాన్‌పల్లికి చెందిన రిటైర్డ్ టీచర్ చల్లా లక్ష్మారెడ్డి ఈనెల23న చేర్యాల పట్టణంలోని ఎస్‌బీఐ నుంచి రూ.1లక్ష నగదు విత్‌డ్రా చేసుకుని తన టీవీఎస్ మోపెడ్ డిక్కీలో ఉంచాడు. దుస్తులు కొనుగోలుకు పాత బస్టాండుకు చేరుకోగా, గుర్తుతెలియని వ్యక్తులు డిక్కీ పగలగొట్టి నగదు అపహరించుకుపోయిన విషయం విదితమే. నగదుతో పాటు ఏటీఎం కార్డు అపహరించిన ఆగంతకులు అదేరోజు ప్రజ్ఞాపూర్ సమీపంలోని ఓ ఏటీఎం నుంచి రూ.3500 నగదును డ్రా చేశారు. దీంతో పోలీసులు కార్డును బ్లాక్‌చేయించారు. ఈవిషయమై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. బ్యాంకు సీసీటీవీ పుటేజీలతో పాటు ప్రజ్ఞాపూర్ ఏటీ ఎం సీసీటీవీ పుటేజీలను పరిశీలించగా నిందితులు స్పష్టంగా కనిపించకపోవడం సవాల్‌గా మారింది. ఈ క్రమంలో స్థానిక పాత బస్టాండు సమీపంలో ఉన్న మెడికల్ షాపులోని సీసీటీవీ పుటేజీలు పరిశీలించారు. బ్యాంకు నుంచి లక్ష్మారెడ్డి నగదు తీసుకుని, ఏటీఎంలో నిల్వ పరిశీలించుకుని వెనుదిరుగుతుండగా, గుర్తుతెలియని వ్యక్తి ఫోన్‌లో మాట్లాడుతూ అతడిని వెంబడించినట్లు గుర్తించారు. అంతేకాకుండా వాహనం పార్క్‌చేసిన ప్రదేశానికి సమీపంలోని దుకాణం ఆవరణలో కూర్చున్న నలుగురు వ్యక్తులు డిక్కీ పగులగొట్టి నగదు తీసుకుని సిద్దిపేట వైపుకు పరుగెత్తినట్లు రికార్డ యింది. అయితే, ఆ యా పుటేజీల్లో నిందితుల ముఖ చిత్రాలు క్షుణ్ణంగా కనిపించకపోవడం సవాల్‌గా మారింది. ఇదిలా ఉండ గా చేర్యాల పట్టణాన్ని సీసీ కెమెరాలతో నిఘామ యం చేశామని చెబుతున్న నేపథ్యంలో, ప్రైవేటు దుకాణాలల్లోని సీసీటీవీ పుటేజీ ఆధారంగా నింది తుల గుట్టురట్టుకావడం పట్ల పట్టణ ప్రజలు ఉసూరుమంటున్నారు.

పశువుల సంతలో రైతులకు అన్నదానం



రైతులకు అన్నదానంచేస్తున్న మురంశెట్టి రాములు, పోలీసులు

సిద్ది పేట కల్చరల్: స్థానిక పశువుల సంతలో సిద్దిరామేశ్వర-రామేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అన్నదానం చేశారు. రెండు సంవత్సరాల నుంచి ప్రతి వారం పశువుల సంతలో అన్నదానం చేస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు మురంశెట్టి రాములు తెలిపారు. కార్యక్రమంలో టూటౌన్ పోలీసులు అశోక్, బాలస్వామి పాల్గొన్నారు.

వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో



అన్నదానం చేస్తున్న వీర శివాజీ యూత్ సభ్యులు

నంగునూరు: నంగునూరు వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి మండపం వద్ద బుధవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, చెలికాని యాదగిరి, యూత్ సభ్యులు సిద్దార్థ, వినోద్, శివ, హరిప్రసాద్, వేణు, ప్రవీన్, నాగరాజు, నర్సింలు, సంపత్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

108 వాహనానికి మరమ్మతు

హుస్నాబాద్: 'హుస్నాబాద్‌లో పని చేయని 108 వాహన.. పది రోజులుగా నిలిచిపోయిన 'సేవలు' అనే శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. 108 వాహన రిపేర్‌కు ఆదేశాలు జారీ చేశారు. నాలుగు టైర్లు పగిలి పోవడంతో మూలన పడిన వాహనానికి కొత్త టైర్లు అమర్చారు. ఇక నుంచి ప్రజలకు 108 వాహనం సేవలందనున్నాయి.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



108 వాహనానికి టైర్లు అమర్చుతున్న మెకానిక్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• సిద్దిపేట మండల ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీహరిగౌడ్

• 'డబుల్' ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

సిద్ది పేట రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని సిద్దిపేట మండల ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీహరిగౌడ్ అన్నారు. బుధవారం ఇర్కోడ్ గ్రామంలో 25 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు మారెడ్డి రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని వారన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈఈ వేణుగోపాల్, ఏఈ వెంకటచారి, నాయకులు రమేశ్‌గౌడ్, బీఆర్‌గౌడ్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణానికి ముగ్గు పోస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ప్రజా సంక్షేమమే

ప్రభుత్వ ధ్యేయం

- **ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**
- **కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత**

బెజ్జంకి: రాష్ట్ర ప్రజలు గొప్పగా బతకాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిక్షణం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సాంస్కృతిక ఛైర్మన్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆడ బిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 75వేలు అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, ప్రసవానంతరం రూ. 12వేలు, కేసీఆర్ కిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉన్నత విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థి చదువుకోసం రూ. 1.20 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. విదేశీ విద్యకు రూ. 25 లక్షలు అందిస్తున్నామన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బతుకమ్మ పండుగకు ఆడ బిడ్డలందరికీ ప్రభుత్వం తరపున చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం 61 మందికి 40లక్షల రూపాయల విలువ చేసే కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. అనంతరం రైతు సంఘం సమన్వయ కమిటీల ఏర్పాటు కోసం ఉమ్మడి మండలాల నాయకులతో సమావేశమై అవగాహన కల్పించారు. రైతు సంఘం కమిటీలను నియమించుకుని అన్ని కుల సంఘాల సభ్యులు భాగస్వాములై ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శరత్ రావు, ఎంపీపీ దామోదర్, దేవ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ రావుల నర్సయ్య, ఉమ్మడి మండలాల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 50 మంది వీఆర్వోలకు పదోన్నతలు

జారీ కాని బదిలీ ఉత్తర్వులు

తూప్రాన్: ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేస్తున్న 50మంది గ్రామ రెవెన్యూ అధికారులకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తు ఆదేశాలు జారీ అయ్యాయి. సంగారెడ్డి జిల్లాలో 24మందికి, మెదక్ జిల్లాలో 12మందికి, సిద్దిపేట జిల్లాలో 14మందికి పదోన్నతులు లభించాయి. మెదక్ జిల్లాకు చెందిన కె. నర్సింహారావు(కొంగోడు), ఎం నర్సింగ్ (చండి), ఎం ప్రవీణ్‌కుమార్(అల్లాపూర్), ఎస్ గంగాధర్(గవ్వలపల్లి), ఆర్ నాగరాజు(రావెల్లి), ఎం హన్మంతరెడ్డి(అక్కన్నపేట), చింతల నాగేశ్(బ్రాహ్మణపల్లి), ఎండీ రుక్మొద్దీన్(ఘనపూర్), ఏ భూపతిరావు (బండపోసాన్‌పల్లి), టీ మధుకుమార్(మాసాయిపేట), ఎన్ ప్రభాకర్ (ఆవంచ), బీ మల్లారెడ్డి(టి.మందాపూర్)కు పదోన్నతి లభించింది.

విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం

- **ఎంతో కాలంగా వస్తున్న విధానానికి స్వస్తి**
- **జూన్ 1 నుంచే పాఠశాలలు**
- **ఏప్రిల్ 12 వరకు విద్యాసంవత్సరం**
- **ఐచ్ఛిక సెలవుల పేరుతో ఉన్నత పాఠశాల మూతకు స్వస్తి**
- **ఐచ్ఛికం వ్యక్తిగతం.. ఒంటి పూటకు డొటే**

కొండపాక: పాఠశాల విద్యావ్యవస్థకు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి అమలు చేయాలని పాఠశాల విద్యా క్యాలెండర్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. ఎన్నో సంవత్సరాల నుంచి అమల్లో ఉన్న పాఠశాలల పునః ప్రారంభ తేదీలు మార్చేసింది. గతంలో ప్రతి జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యేవి. ఏప్రిల్ 23న చివరి పని దినంగా నడుస్తున్నాయి. ఈ విధానానికి స్వస్తి పలికింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన జూన్ 2కంటే ముందు పాఠశాలలు తెరవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి యేటా మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు ఉండేవి. క్యాలెండర్‌లో ఆ ప్రస్తావన లేక పోవడంతో ఒంటి బడులకు స్వస్తి పలికినట్టేనని భావించవచ్చు. ఏప్రిల్ 12 వరకే పాఠశాలలు నడుస్తుండడంతో 20రోజులకు ఒంటి పూట బడులు అవసరం పడి ఉండక పోవచ్చు అనే భావన. క్యాలెండర్‌లో పేర్కొన్న మరో ప్రధాన అంశం ఉన్నత పాఠశాలల పనిదినాలు పెరగనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులందరికి ప్రతి సంవత్సరంలో ఐదు ఐచ్ఛిక సెలవులుంటాయి. పాఠశాలలు మినహా మిగతా శాఖల్లో ఉద్యోగులు మాత్రమే సెలవులు తీసుకుంటారు. కాని పాఠశాలల్లో ఐచ్ఛిక సెలవుల్లో పాఠశాలలకే సెలవులు ఇచ్చేవారు. ఈ విధానాన్ని స్వస్తి పలికింది. ఉపాధ్యాయులు మాత్రమే ఐచ్ఛిక సెలవులు తీసుకోవాలని పాఠశాలలు నడపాలని నిర్ణయించారు. 30 శాతానికి మించకుండా ఉపాధ్యాయులకు ఆ రోజుల్లో సెలవు మంజూరు చేయాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు పాత విధానాన్ని కొనసాగించనున్నారు



అక్టోబర్‌లో జాతీయ క్రీడలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సెప్టెంబర్ 2లోగా మండల, డివిజన్ స్థాయి 20లోగా జిల్లా స్థాయి గేమ్స్ పూర్తి చేయాలి. అక్టోబర్ 4 లోగా రాష్ట్ర స్థాయి గేమ్స్ పూర్తి చేసి జాతీయ స్థాయికి ఎంపికైన టీంలను పంపించాలి .

పాఠశాల వార్షిక దినోత్సవాన్ని జనవరి లేదా ఫిబ్రవరిలో, బాల సభను ప్రతి నెలా 4వ శనివారం మాస్ డ్రిల్, యోగా ప్రతి నెలా మెదటి, మూడవ శనివారం నిర్వహించాలి.

సెలవులు ఇవీ

ఈ విద్యా సంవత్సరానికి సెలవుల వివరాలు ప్రకటించింది

- సెప్టెంబర్ 20 నుంచి ఆక్టోబర్ 4వ తేదీ వరకు దసరా సెలవులు
- మిషనరీ స్కూళ్లకు క్రిస్మస్ సెలవులు డిసెంబర్ 24 నుంచి 28వ తేదీ వరకు
- సంక్రాంతి సెలవులు జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు

పాఠశాలల వేళలు

- ఉన్నత పాఠశాలలు ఉదయం 9-30 నుంచి సాయంత్రం 4-45 గంటల వరకు
- ప్రాథమికోన్నత పాఠశాలలు 9-00 నుంచి 4-15 వరకు
  - ప్రాథమిక పాఠశాలలు 9-00 నుంచి 4-00 వరకు

పరీక్షలు జరిగే తేదీలు

ఫార్మాటివ్ అసైన్‌మెంట్ ఎఫ్‌ఎ-1 జూలై 31 లోగా

ఫార్మాటివ్ అసైన్‌మెంట్ ఎఫ్‌ఎ-2 సెప్టెంబర్ 19 లోగా

సమ్మేటివ్ అసైన్‌మెంట్ - 1 అక్టోబర్ 23 నుంచి అక్టోబర్ 28 వరకు

ఫార్మాటివ్ అసైన్‌మెంట్ - 3 నవంబర్ 30లోపు, పదో తరగతి విద్యార్థులకు ఫార్మాటివ్ అసైన్‌మెంట్ - 4 జనవరి 31లోపు 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఎఫ్.ఎ-4 ఫిబ్రవరి 28లోపల నిర్వహించాలి.

సమ్మేటివ్ అసైన్‌మెంట్ -2 పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించాలి. 11న ప్రోగెస్ కార్డుల అందజేత.

పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 28లోగా ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలి. మార్చి మొదటి వారంలో వార్షిక పరీక్షలు జరుగుతాయి.

దేశాభివృద్ధిలో

ఎల్ఐసీ భాగస్వామ్యం గొప్పది

సికింద్రాబాద్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ శ్రావణ రమేశ్



వాటర్‌కూలర్ అందజేస్తున్న రమేశ్

గజ్వేల్: దేశాభివృద్ధిలో ఎల్ఐసీ భాగస్వామ్యం గొప్పదని సికింద్రాబాద్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ శ్రావణ రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అందజేసిన వాటర్ కూలర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రావణ రమేష్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎల్ఐసీ పెట్టుబడుల ద్వారా దేశం ఆర్థిక ప్రగతి వైపు నడుస్తోందన్నారు. అంతేకాకుండా బీమా ద్వారా ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకుండా ఎల్ఐసీ నిలబడుతోందన్నారు. ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యం పొందాలన్నారు. కారు, బైక్, ఫోన్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నప్పుడు ఎంతో విలువైన మనుష్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ బీమా చేయించుకుని ధీమాగా ఉండాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట శాఖ మేనేజర్ ఏఎస్ఆర్ శర్మ, గజ్వేల్ శాఖ మేనేజన్ అల్లి మహేందర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఈశ్వర్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీమొద్దీన్, ఉపాధ్యాయులు అజయ్‌రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, విజయలక్ష్మి, నరేశ్, ఎల్ఐసీ ఏజెంట్లు సురేందర్, మహేందర్, సాంబయ్య, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌రంగ సమస్యల పరిష్కారం

టీఆర్‌వీకేఎస్‌తోనే సాధ్యం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్



గజ్వేల్‌లో ప్రచారం చేస్తున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు

గజ్వేల్: విద్యుత్ రంగ సమస్యల పరిష్కారమే టీఆర్‌వీకేఎస్ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ అన్నారు. సెప్టెంబర్ 1న జరగనున్న విద్యుత్ యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారాన్ని గజ్వేల్ డివిజన్‌లో బుధవారం వారు నిర్వహించారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో జీపీఎస్పీ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్‌ను కలిసిన వారు గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీఆర్‌వీకేఎస్‌కే ఓటు వేసేలా చూడాలని కోరారు. అనంతరం కోడూరి ప్రకాశ్ మాట్లాడుతూ విద్యుత్ రంగ సమస్యల పరిష్కారం కావాలంటే టీఆర్‌వీకేఎస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ ఇప్పటికే విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేసిన ఘనత మన యూనియన్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల 191ఓట్లు ఉండగా, గజ్వేల్ డివిజన్‌లో 70ఓట్లు ఉన్నాయని, 1989లో ఎన్నికలు జరిగితే ఇప్పటివరకు ఎన్నికలే జరగలేదన్నారు. దాదాపు 28ఏళ్ల తర్వాత సెప్టెంబర్ 8న ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల్లో బల్బు గుర్తుకు ఓటు వేసి మన తెలంగాణ రాష్ట్రంలో మన యూనియన్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు బండారి భాస్కర్, శ్రీనివాస్, బాలయ్య, సత్యనారాయణ, సహదేవ్, పరశురాం, టీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు రేగొండ, నాగులు, తాహేర్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్

గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- **బడ్జెట్‌లో రూ. 5వేల కోట్లు కేటాయించాలి**
- **టీజీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌గౌడ్**

మిరుదొడ్డి: అన్ని రంగాల్లో వెనుకబడిన గౌడ కులస్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధక్షుడు పాపని కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మిరుదొడ్డి రామాలయం పంక్షన్‌హాల్‌లో జిల్లా మొదటి మహాసభను ఆ సంఘం జిల్లా కన్వీనర్ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్ హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం కల్తీ పేరిట కల్లు దుకాణాలపై దాడులు చేయడం సరికాదన్నారు. వెంటనే ఇలాంటి దాడులు జరగకుండా చూడాలన్నారు. గౌడ సొసైటీతోపాటు రూ. 5వేల కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో గౌడల పాత్ర గొప్పదన్నారు. కొత్తగా ఏర్పడిన జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు. అలాగే హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గౌడలను ఎదగనీయకుండా ప్రభుత్వం అడ్డం పడుతోందని ఆరోపించారు. గ్రామాల్లో సొసైటీలను ఏర్పాటు చేసి 5 ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ మాసంలో వేసే లిక్కర్ పాలసీని గౌడకులస్తులకే కేటాయించాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్‌టీ, బీసీ, మైనార్టీలను ఏకం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తామని పేర్కొన్నారు. హక్కులు, ఆర్థిక ప్రగతి కోసం గౌడ కులస్థులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోశాధికారి నర్సాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బాల్‌రాజుగౌడ్, నాయకులు నగేష్ గౌడ్, హన్మంత గౌడ్, బాలాగౌడ్, కిసన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రాజాగౌడ్, పర్షరాములు గౌడ్, అంజా గౌడ్, భూమా గౌడ్, సురేష్ గౌడ్, రామా గౌడ్, బాల్‌నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూంరెడ్డి, పక్కన గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు

గజ్వేల్ నియోజకవర్గంలో
అర్హులందరికీ ఇళ్లు

- గృహ నిర్మాణశాఖ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి

గజ్వేల్: గజ్వేల్ నియోజకవర్గంలో అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇస్తామని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో గడ ప్రత్యేకాధికారి హనుమంతరావుతో కలసి నియోజకవర్గంలో జరుగుతున్న డబుల్ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహిస్తామన్నారు. భూ సంబంధించిన సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. దసరా నాటికి డబుల్ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులను అందించే ప్రయత్నం చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. సమావేశంలో జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎంపీపీలు చిన్నమల్లయ్య, అనంతుల పద్మ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు భూసర్వేకు సహకరించాలి

మర్కుక్: గ్రామాల్లో చేపట్టిన భూసర్వేకు రైతులు సహకరించాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి కోరారు. బుధవారం ఆయన మర్కుక్ మండలం వర్దరాజ్‌పూర్ గ్రామంలో రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వేలో భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు అధికారులకు పూర్తివివరాలను వివరించాలన్నారు. అనంతరం గ్రామంలోని శ్రీవర్ధరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు వేదమంత్రోచ్చరణలతో చైర్మన్ భూంరెడ్డిని ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట సర్పంచ్‌లు నరేశ్, కరుణాకర్, టీఆర్ఎస్ నాయకులు బాల్‌రాజు, సుమన్, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రైతులు ఉన్నారు.

కొండపోచమ్మ నిర్వాసితులకు
అన్ని విధాలా అండగా ఉంటాం

- భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ వసంత

గజ్వేల్: కొండపోచమ్మ భూనిర్వాసితులకు అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ వసంత, గజ్వేల్ ఆర్డీవో డి.విజయేందర్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్, చేబర్తి గ్రామాల్లో కొండ పోచమ్మ రిజర్వాయర్ కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ నిర్వాసితులకు అండగా ఉంటామన్నారు. భూనిర్వాసితుల త్యాగం మరువలేనిదన్నారు. అనంతరం నిర్వాసితులు మాట్లాడుతూ తమ భూమికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు. కాగా చేబర్తికి చెందిన 69.8 ఎకరాలు, అంగడి కిష్టాపూర్‌కు చెందిన 46 ఎకరాల భూమికి చెందిన సుమారు 76 మంది రైతులు హాజరయ్యారు. సమావేశంలో మర్కుక్ తహసీల్దార్ మల్లేశ్, డీటీ కరుణాకర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, రాములుగౌడ్, ఎంపీటీపీ రామదాసుగౌడ్, నహీమ్‌షరీఫ్, గ్రామస్తులు సత్యం, గంగాధర్, బాల్‌నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



అంగడికిష్టాపూర్, చేబర్తి గ్రామాల నిర్వాసితులతో మాట్లాడుతున్న ఉప కలెక్టర్ వసంత, ఆర్డీవో విజయేందర్‌రెడ్డి

సిరంజీలు కావలెను

- హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో ఐపీవి, డీపీటీ వ్యాక్సిన్లు కరువు
- మందులు కరీంనగర్, వ్యాక్సిన్లు సంగారెడ్డి నుంచి సరఫరా
- అందుబాటులో ఉండని సిబ్బంది

హుస్నాబాద్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మజిల్స్, రుబెల్లా (ఎంఆర్) టీకాకు హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో సిరంజిల కొరత ఏర్పడింది. ఫలితంగా బుధవారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు వేసే టీకా నిలిపేశారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 17,700 మంది తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఎంఆర్ టీకా వేయాలని నిర్ధేశించారు. 12వేల వరకు సిరంజిలు ఇచ్చారు. ఈ మండలాల్లోని 109 పాఠశాలల్లో దాదాపు 12 వేల మందికి ఈ టీకాలు వేశారు. ఇంకా అంగన్‌వాడీ చిన్నారులు, ఇంటి వద్ద ఉండే పిల్లలకు వేయాల్సి ఉంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ ఒకటో తేది నుంచి చేపట్టబోతున్నారు. బుధవారం ఒకటి, రెండు పాఠశాలల్లో టీకాలు వేయడంతో సిరంజిల స్టాక్ అయిపోయింది. దీంతో టీకాల కార్యక్రమం నిలిచిపోయింది. మళ్ళీ సిరంజిలు వస్తే గాని కార్యక్రమం సాగని పరిస్థితి ఏర్పడింది.

హుస్నాబాద్ ఆసుపత్రిలో ఐపీవీ, డీపీటీ వ్యాక్సిన్లు కరువు

హుస్నాబాద్ 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు వేసే ఐపీవీ (ఇన్‌యాక్టివేటెడ్ పోలియో వైరస్), డీపీటీ వ్యాక్సిన్లు లేవు. దీంతో ఈ టీకాల



ఫైల్

కోసం పలువురు తల్లిదండ్రులు చిన్నారులతో ఆసుపత్రి చుట్టు తిరగాల్సి పరిస్థితి ఏర్పడింది. ఐపీవీ టీకా చిన్నారులు పుట్టిన 45 రోజులకొకసారి, 105 రోజులకు మరోసారి వేయాల్సి ఉంటుంది. డీపీటీ టీకా 16 నెలల నుంచి 24 నెలల వరకు, మళ్లీ ఐదేళ్లలోపు వేయాల్సి ఉంటుంది. ప్రతి బుధవారం ఆసుపత్రిలో ఈ టీకాలు వేస్తారు. కానీ ఆసుపత్రిలో ఈ వ్యాక్సిన్ లేకపోవడంతో ప్రతివారం 40నుంచి 50 మంది వరకు చిన్నారులతో వచ్చిన తల్లులు టీకాలు వేయించకుండానే వెనుతిరుగుతున్నారు. ముఖ్యంగా ఐపీవీ వ్యాక్సిన్‌ను సబ్‌సెంటర్లకు సరఫరా చేయకపోవడంతో గ్రామాల నుంచి వ్యయాప్రయాసలకు ఓర్చి ఆరోగ్య కేంద్రానికి వస్తే అక్కడ కూడా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

వ్యాక్సిన్లు మెదక్ (సంగారెడ్డి) నుంచి, మందులు కరీంనగర్ నుంచి

కరీంనగర్ జిల్లాలో ఉన్న హుస్నాబాద్, కోహెడ మండలాలు జిల్లాల పునర్విభజనలో భాగంగా సిద్దిపేట జిల్లాలో చేరాయి. అయితే హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వ్యాక్సిన్లు ఉమ్మడి జిల్లా కేంద్రమైన మెదక్(సంగారెడ్డి) నుంచి, మందులు (సెంట్రల్ డ్రగ్‌స్టోర్) కరీంనగర్ నుంచి వస్తున్నాయి. కరీంనగర్ వారిని వ్యాక్సిన్లు అడిగితే "మీ పరిధి మెదక్ జిల్లాలోకి వస్తుందని, సంగారెడ్డిలో అడిగితే పాత కరీంనగర్ జిల్లాలోనే ఇస్తారని" అధికారులు సమాధానమిస్తున్నట్లు తెలిసింది. ఇదే కాకుండా కరీంనగర్ 40 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో స్టాక్ అయిపోగానే గంటల్లో వచ్చేవి. ప్రస్తుతం సంగారెడ్డి కావడంతో 150 కిలోమీటర్ల దూరం రావాల్సి వస్తోంది. దీంతో ట్రాన్స్‌పోర్టు ఇబ్బందిగా తయారైంది. చిన్నారులకు వేసే పోలియో, డీపీటీ, ఐపీవీ, పెంటావాలెంట్, ఎంఆర్, బీసీజీ వ్యాక్సిన్లు సంగారెడ్డి నుంచి వస్తున్నాయి.

అందుబాటులో లేని సిబ్బంది

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి బుధవారం చంటిపిల్లలకు టీకాలు వేసే కార్యక్రమం ఉంటుంది. టీకాలు వేసే సిబ్బంది లేకపోవడంతో చంటిపిల్లల తల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐపీవీ, డీపీటీ టీకాలతో పాటు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పలువురు ఆసుపత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆసుపత్రుల్లో ఎంఆర్ కేంద్రం ఏర్పాటు చేయాలి

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఎంఆర్ టీకాలు వేసే కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు తల్లిదండ్రులు కోరారు. బుధవారం ఎంఆర్ టీకా కోసం ఆసుపత్రికి రాగా ఇక్కడ ఆ టీకా వేయరని చెప్పడంతో నిరాశతో వెనుదిరిగారు. అధికారులు స్పందించి హుస్నాబాద్ ఆసుపత్రిలో ఎంఆర్ టీకా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కరీంనగర్ రీజియన్‌లోకి హుస్నాబాద్ ఆర్టీసీ డిపో?

- త్వరలో వెలువడనున్న ఉత్తర్వులు!

హుస్నాబాద్ : హుస్నాబాద్ ఆర్టీసీ డిపోను కరీంనగర్ రీజియన్‌లోనే కొనసాగించాలన్న కార్మికుల కోరిక నెరవేరబోతుంది. త్వరలో దీనిపై అధికారిక ఉత్తర్వులు



వెలువడనున్నట్లు సమాచారం. ఉత్తర్వులు త్వరలో వస్తున్నది వాస్తవమేనని గుర్తింపు సంఘానికి చెందిన ముఖ్య నాయకుడు తెలిపారు. జిల్లాల పునర్విభజనకు ముందు కరీంనగర్ రీజియన్‌లో ఉన్న ఈ డిపో పునర్విభజనతో హుస్నాబాద్ సిద్దిపేటలో కలువడంతో ఇది మెదక్ రీజియన్‌లో కలిసింది. దీంతో 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్ నుంచి 196 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డికి కార్మికులు వెళ్ళాల్సి వస్తోంది. కార్మికులు సస్పెండ్ అయినా, పనిష్మెంట్ అప్పీల్‌కు, ట్రాన్స్‌ఫర్ పెట్టుకోవాలన్నా, డీజిల్, ఆడిట్‌కు సంబంధించిన విషయాలకు, అడ్మినిస్ట్రేషన్ పనులకు 196 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈనెల 14న హుస్నాబాద్ బస్టాండ్ ఆధునికీకరణ పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావు వద్ద కార్మికులు మొర పెట్టుకున్నారు. ఈ డిపోను ఇదివరకు లాగే కరీంనగర్‌లో కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై మంత్రి హరీశ్ ఇటీవల ఆర్టీసీ ఎండీతో మాట్లాడినట్లు సమాచారం. అడ్మినిస్ట్రేషన్ కోసం కరీంనగర్ రీజియన్‌లో కొనసాగించాలని సూచించినట్లు తెలిసింది. ఈ మేరకు రెండు మూడు రోజుల్లో కరీంనగర్ రీజియన్‌లో కొనసాగించేందుకు ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం.

కల్తీల కథ కంచికేనా?

- నాలుగైదు రోజులు హల్‌చల్
- ఆ తర్వాత కనిపించని తనిఖీలు
- ఒత్తిళ్లకు తలొగ్గినట్లు ఆరోపణలు
- దాడులు కొనసాగిస్తామంటున్న పోలీసులు

గజ్వేల్: నెలక్రితం రాష్ట్రవ్యాప్తంగా కల్తీ వస్తువులు, ఆహార పదార్థాల తయారీ 'లీలలు' బయటపడటంతో ప్రభుత్వం వరుస దాడులు చేయించింది. ఆహార తనిఖీ, పోలీసుశాఖను సమన్వయం చేస్తూ తనిఖీలు చేపట్టింది. జిల్లాలోనూ వరుసగా నాలుగైదు రోజులు తనిఖీలు చేపట్టారు. ఆ తర్వాత షరామామూలే అన్నట్లుగా ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. కల్తీ, గల్తీని అధికారులు మర్చిపోయినట్లు ఉన్నారు. గత నెలలో జిల్లాలో కల్తీ నిత్యావసర వస్తువులు, తినుబండారాలను విక్రయిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులు, విక్రేతలపై అధికారులు విరుచుకుపడ్డారు. వరుస దాడులతో బెంబెలెత్తిస్తూ కేసులు నమోదు చేశారు. పలు ప్రముఖ దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లలోతనిఖీలు చేసి హడలెత్తించారు. ఆ తర్వాత ఒక్కసారిగా దాడులు నిలిపివేశారు. గత నెలలో దుకాణంలో తనిఖీలు చేపట్టిన అధికారులు అటు పిమ్మట ఆవైపు కన్నెత్తి చూడడం లేదు. పోలీసుల దాడులతో ఇక కల్తీలకు చెక్‌పడినట్లేనని జిల్లావాసులు భావించారు. కానీ ఒక్కసారిగా దాడులు నిలిచిపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఒత్తిళ్లకు తలొగ్గారా?

రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో జూలైలో దాడులు నిర్వహించిన అధికారులు ఆ తర్వాత పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారులు, రాజకీయనాయకుల ఒత్తిళ్ల మేరకు ఆయాశాఖల అధికారులు తలొగ్గినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

గజ్వేల్ కేంద్రంగా కల్తీదందా

గజ్వేల్ కేంద్రంగా కల్తీ తినుబండారాలు, ఆహార పదార్థాలు, వంట నూనెలు యథేచ్ఛగా కొనసాగుతున్న వ్యాపారాలు పోలీసుల దాడుల్లో వెలుగుచూశాయి. పోలీసులు నిర్వహించిన ఈ దాడులతో కల్తీదందా బహిర్గతం కావడంతో పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. ఇంతకాలం రంగు, రంగుల ప్యాకింగ్‌తో విక్రయాలను కొనసాగించారు.



గజ్వేల్‌లో పోలీసుల దాడుల్లో బహిర్గతమైన కల్తీ వస్తువులు (ఫైల్)

దాడులు కొనసాగుతాయి
- సతీష్, గజ్వేల్ సీఐ



కల్తీలపై దాడులు కొనసాగిస్తాం. ఇప్పటికే అనేక రకాల కల్తీలను అరికట్టాం. ఇటీవల వరుస కార్యక్రమాలతో కొంత బిజీగా ఉన్నా దాడులు ఆపం. కల్తీవస్తువులు, తినుబండారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ — అర్జున్‌రెడ్డి
సీతారామాంజనేయ — ఫిదా
శ్రీనివాస — జయ జానకి నాయక
వెంకటేశ్వర — నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస — జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ — లై



సీపీఎస్ రద్దుకై ధర్నాను సక్సెస్ చేయాలి

• ఉపాధ్యాయ సంఘాల నాయకులు

దుబ్బాక: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే పునరుద్ధరించాలని టీపీయూఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి జిల్లా కలెక్టరేట్ ఎదుట ముందు నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు బాలకిషన్, వెంక టేశం, యాదయ్య, సురేష్ తదిరులున్నారు.




దుబ్బాకలో, మిరుదొడ్డిలో మాట్లాడుతున్న తపస్, పీఆర్టీయూ నాయకులు

సిక్‌లీవ్ పెట్టిన ఉపాధ్యాయులు

తొగుట: బుధవారం తొగుట ఎంఈవో కార్యాలయంలో సెప్టెంబర్1ని పింఛన్ విద్రోహదినంగా నిర్వహించాలని కోరుతూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిక్ లీవ్ పెట్టి మాట్లాడారు. అదే రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ల ఎదుట సామూహిక ధర్నా చేస్తామన్నారు. టీపీటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, నాయకులు రాజు, సంపత్, నరేశ్, నర్సింగరావు, కిషన్ తదితరులు సిక్ లీవ్ పెట్టిన వారిలో ఉన్నారు.

ధర్నాను విజయవంతంచేయాలి

మిరుదొడ్డి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్నే పునరుద్ధరించాలని పీఆర్టీ టయూ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు స్వర్గం రవీందర్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఆయనవెంట నాయకులు రాజిరెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లేష్, సంతోష్‌రెడ్డి, రాంమోహన్, కనకారెడ్డి, మంజుల, పద్మ, సుమిత్ర, అరుణ, నాగమణి, పద్మ, రాజమణి, స్వర్ణలత, రేణుక, గంగాభారతి తదితరులున్నారు.



తొగుట ఎంఈవో కార్యాలయంలో సిక్‌లీవ్ పెడుతున్న టీపీటీఎఫ్ నాయకులు

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్‌తీగలు

చేర్యాల: చేర్యాల మండలం ఆకునూరు గ్రామ శివారులోని ఇరుమల్ల మల్లయ్య అనే రైతు వ్యవసాయ బావి వద్ద విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. అతి తక్కువ ఎత్తులో తీగలు వేలాడుతుండటంతో వ్యవసాయపనులకు ఆటంకం కలుగుతున్నదని, తలపై సామాగ్రి పెట్టుకుని వెళుతున్న క్రమంలో ప్రాణాపాయం నెలకొందని రైతు వాపోతున్నాడు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రైతు మల్లయ్య కోరుతున్నాడు.

'హరితహారం మొక్కలను సంరక్షించాలి'



ఈత మొక్కలను నాటుతున్న ఎంపీపీ రేణుక

తొగుట: బుధవారం ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ భూమిలో హరితహారంలో భాగంగా తొగుట ఎంపీపీ రేణుక ఈత మొక్కలను నాటి మాట్లాడారు. మొక్కలను సంరక్షించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, సర్పంచ్ బుర్ర అనిత, నాయకులు బుర్ర నర్సింలు, గంట రవీందర్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి

చేర్యాల: మండలంలోని ముస్త్యాల గ్రామంలో పంచాయతీ నిధుల ద్వారా పలు వీధుల్లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచు కొంగరి గిరిధర్, ఎంపీటీసీ బొలుగం రామస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజారాం నాయక్, అతార్ అహ్మద్, బండోజు భాస్కర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చెత్తాచెదారాన్ని తొలగించాలి

• ఏఐవైఎఫ్ నాయకులు

దుబ్బాక: దుబ్బాక కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రూపేష్, శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆసుపత్రిని పరిశీలించిన వారు విలేకరులతో మాట్లాడారు. ఆసుపత్రి అవరణలో పేరుకుపోయిన చెత్తతో రోగులకు మరిన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరారు. వారివెంట నాయకులు నవీన్‌కుమార్, ప్రశాంత్, నర్సింలు, రాజు, మహేందర్, మల్లేశం, కనకరాజు తదితరులున్నారు.

రహదారిపై స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలి

• పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాస్తారోకో

చేర్యాల: ముస్త్యాల మోడల్ స్కూల్, జడ్పీఎస్ఎస్‌ల ఆవరణలో జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో చేశారు. ప్రధాన రహదారి పక్కనే పాఠశాలల సముదాయం ఉండటంతో రోడ్డు దాటుతున్న సమయంలో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని పడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అందె అశోక్ అన్నారు. వాహనాలు అజాగ్రత్తగా, అతివేగంగా వస్తున్న క్రమంలో విద్యార్థులు రోడ్డు దాటాలంటే భయపడుతున్నారన్నారు. అలాగే, ఉదయం, సాయంత్రం వేళల్లో సమయానికనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో చేర్యాల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పీడీఎస్‌యూ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలో నాయకులు పోతుగంటి కిషోర్, పరంకుశ వెంకటేశ్, గుడ్ల బాబు, షబ్బీర్, చింతల రమేశ్, వెంకటేశ్, మౌనిక, శ్రీలత, రాజు, పాల్గొన్నారు.



నాయకులతో కలిసి రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

చేర్యాల టౌన్: చేర్యాల పెద్దమ్మగడ్డ జడ్పీఎస్ఎస్‌లోని ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం. జి.రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 4లోపు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అదనపు బస్సుకోసం వినతి



వినతిపత్రమిస్తున్న కనకయ్య

చేర్యాల: కొమురవెల్లి మండల విద్యార్థుల ప్రయాణ ఇక్కట్లు తీర్చేందుకు అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మాజీ ఉప సర్పంచ్, యాదవ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గంధమాల కనకయ్య బుధవారం జనగామ జిల్లా ఆర్టీసీ డిపోమేనేజర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. కొమురవెల్లి గ్రామం లోపలి నుంచి చేర్యాలకు అదనపు బస్సు ఏర్పాటుచేయాలని కోరగా డీఎం సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.

'సమైఖ్య సంఘాలను పటిష్ఠం చేయాలి'

మిరుదొడ్డి: దుబ్బాక నియోజకవర్గంలోని ఐదు మండలాల గ్రామ సమైఖ్య సంఘాలను పటిష్ఠం చేయాలని స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ రవికుమార్ మహిళా సంఘ సభ్యులకు సూచించారు. బుధవారం మిరుదొడ్డి వెలుగు కార్యాలయంలో ఐదు మండలాల సంఘ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 151మహిళ సంఘాలున్నాయన్నారు. సంఘాల పనితీరు, నిర్వహణ చూసి సంఘాలకు గ్రేడింగ్ ఇస్తామని తెలిపారు. వాటి ద్వారానే మహిళా గ్రూపులకు రుణాలు మంజూరవుతాయన్నారు. సమావేశంలో ఏసీ మధుసూదన్, డీఎంజీ బాలకిషన్, ఏపీఎంలు కిష్టారెడ్డి, బాబురావు, మగ్దూం అలీ, బాల్‌రాజు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో గణపతిహోమం

చేర్యాల: గణపతి నవరాత్రోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ఓల్డ్ ఎస్ఆర్‌వో కార్యాలయ వీధిలో బ్రిలియంట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గణపతి హోమం నిర్వహించారు. పట్టణానికి చెందిన వీరబత్తిని సత్యనారాయణ దంపతులు హోమం నిర్వహణ దాతగా వ్యవహరించారు. దాసరి చంద్రయ్య, దాసరి అనిల్ దంపతులు అభిషేకం జరిపారు.



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

దత్తత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

• సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ గణేష్

చేర్యాల: జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన దత్తత గ్రామమైన చేర్యాలలో అభివృద్ధిని వేగవంతంచేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముస్త్యాల గణేష్ డిమాండ్‌చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రైతు బజారు, చేపల మార్కెట్ల అభివృద్ధికి, పెద్ద చెరువు సుందరీకరణకు నిధులు మంజూరైనా పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారన్నారు. పెద్దమ్మగడ్డ జడ్పీఎస్ఎస్ భవనం కూలిపోయే స్థితిలో ఉన్నా పట్టించుకోవడంలేదన్నారు. అంగడి బజారు నుంచి నంగునూరు రోడ్డు విస్తరణ చేపట్టడంలో, శిథిలావస్థలో ఉన్న పశువుల ఆసుపత్రికి నూతన భవన నిర్మాణానికి చొరవ తీసుకోకపోవడం చూస్తే దత్తత గ్రామంపై ఎమ్మెల్యే చిత్తశుద్ధి అవగతమవుతుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఈ.భూమయ్య, ఏ.స్వామి, మాజీద్, దామోదర్, మల్లయ్య, శ్రీనివాస్, నాగరాజు, సిద్దులు, కర్రె శ్రీనివాస్, సురేందర్, వెంకటేశ్, మహేశ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశం, హబీబున్నీసాలను విధుల్లోకి తీసుకోండి

• జేసీ, మునిసిపల్ కమిషనర్లకు వీఆర్వోలు, కాంగ్రెస్ నాయకుల వినతి

సిద్దిపేట అర్బన్: సస్పెండ్ అయిన సిద్దిపేట వీఆర్వో ఇల్లెందుల వెంకటేశంను సస్పెన్షన్ ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు ధర్నా చేశారు. అనంతరం జేసీ పద్మాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. 25 సంవత్సరాల క్రితమే అట్టి స్థలం అప్పటి ఎమ్మెల్యే, ఇప్పటి సీఎం కేసీఆర్ దళితులకు గృహ నిర్మాణాలకు ఇచ్చినట్లు వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రవి తెలిపారు. స్థలానికి చెందిన గ్యాదరి కనకవ్వ వద్ద పట్టా సర్టిఫికేట్ కూడా ఉన్నదన్నారు. వీఆర్వోకు ఎటువంటి సంబంధం లేదని, ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. వీఆర్వోలు లింగం, శ్రీనివాస్, నర్సింలు, కిట్టు, యాదగిరి, నర్సింలు, నాగరాజు, తదితరులు వినతిపత్రమిచ్చిన వారిలో ఉన్నారు.




జేసీకి, కమిషనర్‌కు వినతిపత్రమిస్తున్న వీఆర్‌వోలు, కాంగ్రెస్, మైనార్టీ నాయకులు

నోటీసు ఇవ్వకుండానే సస్పెన్షనా?

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట మునిసిపాలిటీలో టీపీబీవోగా పని చేస్తున్న హబీ బున్నీసాను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం సరైంది కాదని కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రభాకరవర్మ, మైనార్టీ నాయకులు వహీద్ ఖాన్, అత్తు, కలిమొద్దీన్, ఆరీఫ్, ఫైజాన్, చాంద్ పాషా అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన మహిళా అధికారిని నోటీసు ఇవ్వకుండా, మునిసిపల్ కమిషనర్‌ను సంప్రదించకుండానే కలెక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి సస్పెండ్ చేయడం తగదన్నారు. ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మునిసిపల్ కమిషనర్ రమణాచారికి వారు వినతిపత్రం అందజేశారు.

'కళ్లకు గంతలు కట్టుకుని 'ఐకేపీ' నిరసన

సిద్దిపేట రూరల్: మండల అకౌంటెంట్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగులు కళ్లకు గంతలు కట్టుకుని, మౌనం పాటించి నిరసన తెలిపారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి బాలనారాయణ, సభ్యులు శ్రీనివాస్, బాబు, రమేశ్, స్వప్న, రాజు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక



సర్టిఫికేట్లను పరిశీలిస్తున్న బ్యాంకర్లు

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేట పట్టణ పరిధిలోని షెడ్యూల్ కులాల యువతకు ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులను గుర్తించుటకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 2017-2018 ఆర్థిక సంవత్సరానికి గాను మంజూరైన 65 యూనిట్లకు సంబంధించి ఇంటర్వ్యూలు ముగిశాయి. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 385 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించగా 361 మంది హాజరయ్యారు. మునిసిపల్ కమిషనర్ కేవీ రమణాచారి ఆధ్వర్యంలో పట్టణంలోని 11 మంది బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ సాయిక్రిష్ణ, ఏడీఎంసీ సంతోష్, మోహన్, వైదేహి, రేణుక జ్యోతి, మమత, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డా.ముఖర్జీకి ఐఎమ్ఏ సన్మానం

సిద్దిపేట టౌన్: హైద్రాబాద్‌లోని మ్యాక్స్‌క్యూర్ మాదాపూర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రముఖ కార్డియాలజిస్ట్ ముఖర్జీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేటలో సన్మానం చేశారు. ముఖర్జీ ప్రతి మంగళవారం సిద్దిపేటలో ఇక్కడి ప్రజలకు వైద్య సేవలందిస్తారని ఐఏఎమ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఐఎమ్ఏ అధ్యక్షుడు డా.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామ్‌మోహన్, ప్రధాన కార్యదర్శి భీమేశ్, మ్యాక్ క్యూర్ మాదాపూర్ ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రంగారావు, రవికుమార్, ఏరియా ఇన్‌చార్జి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమిచ్చిన పట్టా భూమిలోనే నిర్మాణం

• కౌన్సిలర్ గ్యాదరి రవీందర్

సిద్దిపేట మున్సిపాలిటీ: ప్రభ్యుత్వమిచ్చిన పట్టా భూముల్లోనే నిర్మాణాలు జరిపితే, వాటిని అక్రమ నిర్మాణాల పేరిట కూల్చివేయటం తగదని కౌన్సిలర్ గ్యాదరి రవీందర్ అన్నారు. ఈ విషయమై దళితులతో కలిసి ఆయన మునిసిపల్ కమిషనర్ కేవీ రమణాచారికి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం నిర్మాణం జరుపుతున్న స్థలంలో నిరుపేదలైన దళితులకు సీఎం కేసీఆర్ సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పట్టాలిచ్చారన్నారు. అధికారులు వాస్తవాలు తెలుసుకోకుండా అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనవెంట జక్కుల కృష్ణ, గ్యాదరి వెంకటస్వామి, జగన్, కృష్ణ, దాసరి రాజు, గ్యాదరి రాజారాం, విజయ్, కిషన్ ఉన్నారు.



వినతి పత్రమిస్తున్న దళిత సంఘం నాయకులు

'కళా ఉత్సవ్'తో ప్రతిభకు గుర్తింపు

సిద్దిపేట రూరల్: బాలల్లో ఉన్న కళలను, ప్రతిభను ప్రోత్సహించడానికే 'కళా ఉత్సవ్' దోహద పడుతుందని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ రామేశ్వర్ తెలిపారు. బుధవారం సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రంథాలయ సమావేశ మందిరంలో కళా ఉత్సవ్-2017 జిల్లా స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప విద్యాధికారి శ్యాం ప్రసాద్‌రెడ్డి, హెచ్‌ఎం నారాయణరెడ్డి, న్యాయ నిర్ణేతల మండలి అధ్యక్షుడు బాలముకుంద శర్మ, మంగళా జోషి, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1 ధర్నాను జయప్రదం చేయాలి

• ఉపాధ్యాయ సంఘాలు

సిద్దిపేట రూరల్: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా సభ్యులు బుధవారం పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రమిచ్చారు. సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న సిద్దిపేట కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు రిక్కల రవీందర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, తిరుపతి, లింగమూర్తి, రాకేశ్‌రెడ్డి, శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రమిస్తున్న నాయకులు

ఉపాధ్యాయ సంఘాల మద్దతు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యుడు జైన సత్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే, సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు విడివిడిగా జాక్టో, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీశ్, ప్రధాన కార్యదర్శి కే.హరికిషన్, వెంకటరమణరెడ్డి, రాజమౌళి, సువర్ణలత ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

సిద్దిపేట టౌన్: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరానగర్ జడ్పీహెచ్‌ఎస్‌లో క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులనందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు దొంతుల రాంచంద్రం, ఈశ్వరయ్య, భగవాన్‌దాస్, జేజేనాథ్, మంత్రి ఓఎస్‌డీ బాలరాజు, ప్రిన్సిపాల్ రామస్వామి, సామాజిక తెలంగాణ వేదిక జిల్లా కన్వీనర్ జాన్‌వెస్లీ, ఉపాధ్యాయులు రవీందర్, మధు పాల్గొన్నారు.

'గ్రామస్థులకు తాగునీరందించడమే లక్ష్యం'



బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ యాదగిరి

నంగునూరు: నంగునూరు గ్రామ ప్రజలకు తాగునీరందించడమే లక్ష్యమని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి అన్నారు. బుధవారం నంగునూరులోని ప్రజా అవసరాల కోసం 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేంకటేశ్వర ఆలయం వద్ద, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వద్ద వేసిన రెండు బోర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మంగు రాధాకిషన్, గాడిపల్లి నర్సింహారెడ్డి, అప్పిసు నర్సింలు, సంపత్, సొప్పరి సాయిలు, పోల్సాని యాదగిరి, పర్షరాములు, జంగిటి శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.

'సమయానికి బస్సులు నడపాలి'

చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్: సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చంద్లాపూర్ గ్రామంలో విద్యార్థులు ధర్నా చేశారు. సమయానికి బస్సులు రాకపోవటంతో కళాశాలకు, పాఠశాలలకు వెళ్లలేకపోతున్నామని వారన్నారు. అనంతరం సిద్దిపేట డిపో వద్దకు చేరుకుని డీఎం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రశాంత్, సహాయ కార్యదర్శి మధు, భరత్, కరుణాకర్, షారూఖ్, నవీన్, రాజు, రమేశ్, రాజేశ్, సుప్రియ, శిరీష పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి: ఎంపీపీ

సిద్దిపేట రూరల్: బుధవారం సిద్దిపేట మండలం లక్ష్మిదేవిపల్లిలో హరితహారంలో భాగంగా ఎంపీపీ ఎర్ర యాదయ్య మొక్కలను నాటి మాట్లాడారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ఆయనన్నారు. కార్య క్రమంలో ఎంపీడీవో సమ్మిరెడ్డి, సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, ఎంపీటీసీ దండు రాజు, ఏపీవో నర్సింగరావు, నాయకులు గ్యార యాదగిరి, పెద్ది భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రామ పంచాయతీ ఆవరణలో పండ్ల మొక్కలను నాటారు.



మొక్కలను నాటుతున్న ఎంపీపీ యాదయ్య

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నరేష్

సిద్దిపేట మున్సిపాలిటీ: బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడిగా సిద్దిపేటకు చెందిన కోడూరి నరేష్ ఎన్నికయ్యారు.



నరేష్

బీజేవైఎం సోషల్ మీడియా వర్క్‌షాప్

సిద్దిపేట రూరల్: భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోషల్ మీడియాపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వంగ రాంచంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

- ప్రకటనలు ఇచ్చేందుకు.. 9985410904, 7386571292
- దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9985447079
- మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985410682



హుస్నాబాద్‌లో సినిమా
వెంకటేశ్వర ఏ/సీ
నేనే రాజు నేనే మంత్రి

జనవరి 1నుంచి గోదావరి జలాలు

● హుస్నాబాద్ సబ్‌డివిజన్‌కు రూ.60కోట్ల నిధులు మంజూరు : ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసచారి

హుస్నాబాద్‌రూరల్: మిషన్ భగీరథ పనులు డిసెంబర్ 31కి పూర్తి చేసి జనవరి ఒకటి నుంచి ప్రతి ఇంటికి గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసచారి తెలిపారు. బుధవారం హుస్నాబాద్ మండలపరిషత్‌లో గ్రామాల్లో ఇంటింటికి బిగించే నల్లా కనెక్షన్లపై కాంట్రాక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లలో కలిసిన హుస్నాబాద్ సబ్‌డివిజన్‌లోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, బెజ్జంకి మండలాల గ్రామాల్లో పైపులైన్ కనెక్షన్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణాలకు రూ.60 కోట్ల నిధులతో పనులను చేపట్టినట్లు ఈఈ శ్రీనివాసచారి వెల్లడించారు. ప్రతి ఇంటికి ఒక్కొక్క మనిషికి 100 లీటర్ల చొప్పున తాగు నీటిని ప్రతి రోజు అందిస్తామని ఆయన తెలిపారు. సిద్దిపేట జిల్లాలో మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాయని పెండింగ్‌లో ఉన్న హుస్నాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో అన్ని గ్రామాల్లో కూడా వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జానకితో పాటు ఏఈలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టర్లకు పైపులైన్ కనెక్షన్లపై అవగాహన కల్పిస్తున్న ఈఈ శ్రీనివాసచారి

సీపీఎస్ రద్దుకు ర్యాలీ, ధర్నా

హుస్నాబాద్‌రూరల్: సీపీఎస్ రద్దు ఉద్యమానికి మద్దతు తెలుపుతూ సెప్టెంబర్ 1న హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్‌లోని ఉపాధ్యాయులు సెలవు పాటించాలని టీటీజేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అక్కన్నపేట చౌరస్తాలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉపాధ్యాక్షుడు సర్దార్, వివిధ సంఘాల నాయకులు శంకర్‌నాయక్, కిషన్ నాయక్, ఒదెలు, మల్లయ్య, రాజు, వెంకటమల్లు, వెంకటేష్, యాదయ్య, సదయ్య ,వెంకట్‌రెడ్డి, హరిప్రసాద్, బాల్‌రెడ్డి తదితరులున్నారు.



పట్టణంలో ధర్నా చేస్తున్న టీటీజేఏసీ నాయకులు

మద్దూరులో

మద్దూరు: 2004 సెప్టెంబర్ 1 నుంచి అమలవుతున్న నూతన పెన్షన్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలుపర్చాలని కోరుతూ మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ర్యాలీ చేసి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ టైపిస్టు రాజ్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు నాళ్ల లక్ష్మయ్య, టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్, టీపీయూఎస్ అధ్యక్షుడు బాలభాస్కర్, టీపీటీఎఫ్ అధ్యక్షుడు యాదగిరి, ఎస్‌టీయూ అధ్యక్షుడు స్వర్ణకుమార్, ఎస్‌సీఎస్‌టీయూఎస్ అధ్యక్షుడు రవి, టీఎస్‌సీపీఎస్ఈఏ అధ్యక్షుడు నరేష్ వినతి పత్రంలో ఇచ్చిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కైలాసం, సెక్రటరీలు శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాల్గు రోజులుగా తెరుచుకోని పశువైద్యశాల

మద్దూరు: మండలకేంద్రంలోని పశువైద్య కేంద్రం నాలుగు రోజులుగా తెరుచుకోవడం లేదు. దీంతో పాడి రైతుల ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన పశు చికిత్సా కేంద్రాల్లో వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో నాల్గు రోజులుగా పశువైద్య కేంద్రం తెరుచుకోకపోవడం శోచనీయంగా మారింది. అధికారుల పట్టింపు లేకుండా పోయిందని రైతులు మండిపడుతున్నారు. వైద్యసేవలందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మండలకేంద్రంలో నాల్గు రోజులుగా తెరుచుకోని పశువైద్య కేంద్రం

వనభోజనాలకు తరలిన విద్యార్థులు

అక్కన్నపేట: మండలంలోని ధర్నారం, నందారం, కపూర్‌నాయక్ తండా, తొక్కి తండా, మల్‌చెర్వు తండా, నర్సింగ్ తండా రేగొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం వనభోజనాలకు తరలివెళ్లారు. మండలంలోని రామవరం గ్రామ శివారులోని మామిడి తోటలో ఆట పాటలతో ఉల్లాసంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వనభోజనాలు చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాహిద్ సల్మా, గుగులోతు తిరుపతి నాయక్, శంకర్‌నాయక్, మురళి, సంపత్ రెడ్డి, లక్ష్మీ, రజిత, అరవింద, అనిత, సరస్వతి, మోహన్, రమేష్, కుమార్ తదితరులున్నారు.



మామిడి తోటలో వనభోజనాలు చేస్తున్న విద్యార్థులు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

మద్దూరు: మండలంలోని పలు గ్రామాల్లోని బాధితులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం ఎంపీపీ మంద మాధవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు అన్ని విధాలా సహాయ పడుతుందన్నారు. ఈ సందర్భంగా కమలాయపల్లి గ్రామానికి చెందిన శనిగరం సురేష్‌కు రూ. 8వేలు, నర్సాయపల్లికి చెందిన మహంకాళి మణెమ్మకు రూ. 20వేలు, బద్దిపడిగె విమలకు రూ. 16వేలు, గాగిళ్లాపూర్‌కు చెందిన కేశపురం కొమురయ్యకు రూ. 14వేలు, దూల్మిట్ట గ్రామానికి చెందిన బూర మల్లవ్వకు రూ. 10.500, బెక్కల్ గ్రామానికి చెందిన కిష్టయ్యకు రూ.18.500ల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, నాయకులు, మంద యాదగరి, మేక సంతోష్ ఉన్నారు.

'నాణ్యమైన వైద్యం అందించాలి'

కోహెడ: ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచి నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి జేరిపోతుల కరుణాకర్ డిమాండ్ చేశారు. బుధవారం కోహెడలో విలేకరులతో మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆగస్టు 28 నుంచి అక్టోబర్ పది వరకు ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రైవేటు వైద్యం ప్రజలకు ప్రాణ సంకటంగామారినందున ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పారునంది అనిల్, అందెస్వామి, చిట్యాల ప్రశాంత్, శేఖర్, అజయ్, కుమార్ తదితరులున్నారు.

కూరెల్లలో పొలం బడి

కోహెడ: మండలంలోని కూరెల్ల గ్రామంలో దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్తిపంట తెగుళ్లపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శ్రీశైలం అనే రైతు పత్తిపంట క్షేత్రంలో అవగాహన కల్పించారు. పత్తిచేనులో అక్కడక్కడా ఆముదం, బంతి, మొక్కజొన్న, తెల్లజొన్న, పొద్దు తిరుగుడు విత్తనాలు నాటి పత్తి తెగుళ్లకు రక్షణ కల్పించాలని సూచించారు. పత్తిలో వచ్చే ఆకుపచ్చ, కాయ తొలుపు పురుగులకు లింగార్చక గుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, సంఘ శ్రీధర్, శ్రీధరాచారి, సుభాష్ తదితరులున్నారు.

ఎస్సీ రుణాలకు ఇంటర్వ్యూలు

కోహెడ: మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన యూనిట్ల కోసం కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రుణాల అభ్యర్థులకు ఆయా బ్యాంకుల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. 2017-18 సంవత్సరంలో 41ఎస్సీ కార్పొరేట్ల యూనిట్ల మంజూరుకు 356మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. దరఖాస్తు దారులు ఆన్‌లైన్ జిరాక్సుతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన మండలాధ్యక్షుడు

కోహెడ: మండలంలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పిల్లి కిష్టయ్యగౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. బుధవారం గౌడ సంఘం మండలాధ్యక్షుడు కోహెడ పర్శరాములు గౌడ్ కిష్టయ్యగౌడ్‌ను పరామర్శించారు. ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కిష్టయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట పొన్నం ఎల్లయ్యగౌడ్, పిల్లి సంపత్ కుమార్, జాగీరు మల్లయ్య,సాయిలు, సత్తయ్య, శంకర్ తదితరులున్నారు.



గీతాకార్మికుడిని పరామర్శిస్తున్న గౌడ సంఘం నాయకులు

విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణి



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

బెజ్జంకి: ఇందిరాగాంధీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మండంలోని దాచారం ప్రభుత్వ పాఠశాలలో యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పులి కృష్ణ, నాగరాజు, సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులున్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి

కోహెడ: పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని పెరుకల గడ్డ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న అన్నాడి మల్లారెడ్డి ఎన్నికయ్యారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పి.లక్ష్మీ, ఎల్.రాములు, ఎ.రమణారెడ్డి, వి.రవీందర్‌ను ఎన్నుకున్నారు. వీరిని మండలాధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, నారాయణ అభినందించారు.

'కల్లుగీత వృత్తిపై ప్రభుత్వం కుట్ర'

హుస్నాబాద్‌టౌన్: కల్లుగీత వృత్తిని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలో భాగంగా 164 జీవోను తీసుకవచ్చిందని వెంటనే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోహెడ కొంరయ్య గౌడ్ డిమాండ్ చేశారు. నూతన కల్లుగీత పాలసీని రూపొందించాల ని ఇంతజరుగుతున్నా టీఆర్ఎస్‌లోని గౌడ కుల ప్రతినిధులు నోరు మెదపకపోవడం విచారకరమన్నారు.

మహేంద్రా ట్రాక్టర్ డీలర్స్ ఆధ్వర్యంలో రైతులకు షోగేమ్స్

హుస్నాబాద్ : మహేంద్రా ట్రాక్టర్ ప్రచారంలో భాగంగా బుధవారం హుస్నాబాద్‌లో రైతులకు షోగెమ్స్ నిర్వహించారు. ఇందులో గెలుపొందిన రైతులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎసీ మహేంద్రా ట్రాక్టర్‌ను లాంచింగ్ చేశారు. అధునిక పరిజ్ఞానంతో ఈ ట్రాక్టర్లు వస్తున్నాయని మహేంద్రా ట్రాక్టర్ కరీంనగర్ జిల్లా డీలర్ చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంకర్ రైతులతో షో గేమ్‌లు నిర్వహించి ఉల్లాసపరిచారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	పిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి తూఫాన్
వెంకటేశ్వర	జయ జానకి నాయక

అన్నం పరబ్రహ్మ స్వరూపం

• జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్


గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న విద్యార్థులు

గజ్వేల్‌టౌన్: అన్నం పరబ్రహ్మ స్వరూపమని జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. పట్టణంలోని వినాయకనగర్‌లో బుధవారం ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జీపీఎస్సీ వైస్‌చైర్‌పర్సన్ దుంబాల అరుణభూపాల్‌రెడ్డి, కమిషనర్ శంకర్, కౌన్సిలర్లు వసీంఖాన్, నాయకులు అనూప్, చారీ, సిబ్బంది గోపాల్‌రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

పట్టణంలోని జీఎంఆర్ జూనియర్ కళాశాల, విజేత డిగ్రీ కళాశాలలో వినాయక నిమజ్జన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టి, ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, దేవేందర్‌రెడ్డి, డైరెక్టర్ ఉమాగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు నర్సింలు, ఆరికె తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం

గజ్వేల్‌టౌన్: గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉమాశశి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉమారాణి, దేవదాసు, చంద్రకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలి'

ములుగు: రాష్ట్రంలోని ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జోగిని రవి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొత్తూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ముదిరాజ్‌లకు సక్రమంగా అందడం లేదని, ప్రభుత్వం వెంటనే ముదిరాజ్‌లను బీసీ(డీ) నుంచి బీసీ(ఏ)లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట నాయకులు రవి, కృష్ణ, నర్సింలు, వెంకటేష్, యాదగిరి తదితరులున్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్‌లోని శ్రీవాగ్దేవి విద్యాలయంలో విద్యార్థులకు బుధవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, సురేఖ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న వారికి సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాయిలు, హెచ్‌ఎం మహిపాల్‌రెడ్డి, వైద్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అవలంబిస్తున్నవి ప్రజావ్యతిరేక విధానాలు

• కాంగ్రెస్ పూర్వ జిల్లా అధికార ప్రతినిధి చాడ రామరాజుపంతులు


రామరాజుపంతులు

గజ్వేల్‌టౌన్: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని కాంగ్రెస్ పూర్వ జిల్లా అధికార ప్రతినిధి చాడ రామరాజుపంతులు విమర్శించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఆత్మబలిదానాలు, త్యాగాల అనంతరం రాష్ట్రం సిద్ధించి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం చేస్తున్నారని, రైతుల మనోభావాలకు విలువనివ్వకుండా కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన భూసేకరణ చట్టాన్ని కాదని, కొత్త జీవోలను రూపొందించి భూసేకరణ చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో రైతులే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

గ్రామాల్లో పనులన్నీ పూర్తి చేయాలి

• ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి
• నియోజకవర్గ పీఆర్ అధికారులతో హైదరాబాద్‌లో సమీక్ష


సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

రాయపోల్: దుబ్బాక నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం దుబ్బాక నియోజకవర్గానికి చెందిన పీఆర్ అధికారులతో హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహించారు. ఆయా అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో చేపట్టిన పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్లు, తారు రోడ్ల నిర్మాణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులను ప్రారంభించి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో గొడుగుపల్లి సర్పంచ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, పీఆర్ డిప్యూటీ ఈఈ భరత్‌రాజ్, ఆయా మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి గురువారం దౌల్తాబాద్ మండలంలో పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఉదయం మండలంలోని గాజులపల్లిలో కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం దౌల్తాబాద్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు.

అవకతవకలకు పాల్పడితే సహించేది లేదు

• ఈజీఎస్ అడిషనల్ పీడీ స్వామిగౌడ్, డీఆర్డీఏ అడిషనల్ పీడీ ప్రభాకర్


ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

వర్గల్: ఉపాధిహామీ సిబ్బంది అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని ఈజీఎస్ అడిషనల్ పీడీ స్వామిగౌడ్, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ ప్రభాకర్ హెచ్చరించారు. బుధవారం వర్గల్ ఎంపీపీ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం పదో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. జాబ్‌కార్డు కోసం కూలీల నుంచి డబ్బు వసూలు చేశారన్న ఆరోపణల వల్ల మినాజీపేట ఫీల్డ్‌అసిస్టెంట్ క్రిష్ణను విధుల నుంచి తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలోని పనులపై ఈ నెల 16 నుంచి 30 వరకు నిర్వహించిన పనులపై రూ. 1,55,82,531 చెల్లింపులపై తనిఖీ నిర్వహించామన్నారు. పనులు చేయకుండానే చేసినట్లు రికార్డులు నమోదు చేసినందుకు రూ. 2,8669 రికవరీ చేశామన్నారు. రూ. 32,700 జరిమానా విధించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డమీది కళావతి, జడ్పీటీసీ అయ్యగాల్ల పోచయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, డీవీవో రేఖ, ఏపీవో నాగలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీఆర్పీ, డీఆర్పీఎస్‌లు, వీఎస్‌ఏలు పాల్గొన్నారు.

'సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే చర్యలు తప్పవు'

కొండపాక: ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలను ఇతరులకు విక్రయిస్తే చర్యలు తప్పవని పశుసంవర్ధక శాఖ జేడీ అంజయ్య హెచ్చరించారు. కొండపాక మండలం దుద్దెడలో బుధవారం నిర్వహించిన గొర్రెల కాపరులు సొసైటీల అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్లకుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే గొర్రెల పంపిణీ పథకాన్ని సీఎం ప్రారంభించారని తెలిపారు. మండలంలో 802 యూనిట్లకు గాను 799 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కొండపాక సొసైటీ అధ్యక్షుడు కనకరాములు, మల్లేశం, వెంకటేశం, యాదగిరి, నూనె కుమార్, స్వామి, కనకయ్య, సత్తనారాయణ, రాజన్న, అయిలయ్య 20 సంఘాల అధ్యక్షులు, పశువైద్యాధికారి ప్రగతి పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

• విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి రఘోత్తమ్‌రెడ్డి

జగదేవ్‌పూర్: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి, పీఆర్టీయూ మాసపత్రిక సంపాదకుడు రఘోత్తమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వర్దరాజ్‌పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ పదవీ విరమణ సభను జగదేవ్‌పూర్‌లోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, అన్ని వృత్తుల కన్నా ఈ వృత్తికి ఎంతో గౌరవముంటుందన్నారు. 30ఏళ్లుగా సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివని రఘోత్తమ్‌రెడ్డి కొనియాడారు. అనంతరం సత్యనారాయణ దంపతులను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ ఎంబరి రాంచంద్రం, పీఆర్టీయూ జగదేవ్‌పూర్, మర్కుక్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు శశిధర్‌శర్మ, వెంకటేశ్వర్‌రెడ్డి, శేఖర్, నాయకులు కరీమొద్దీన్, వేమారెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌నారాయణ, వెంకటేష్, కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యారెడ్డి, బషీరొద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

నర్సింహారెడ్డికి ఎంపీ పరామర్శ

జగదేవ్‌పూర్: టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేశిరెడ్డి నర్సింహారెడ్డిని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం నర్సింహారెడ్డి తల్లి అనసూయ గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ నర్సారెడ్డి కేశిరెడ్డి నర్సింహారెడ్డి, జీవన్‌రెడ్డిని పరామర్శించారు. అలాగే మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి కూడా వారిని పరామర్శించారు. అనంతరం జడ్పీటీసీలు సింగం సత్తయ్య, ఎంబరి రాంచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, అనంతుల నరేందర్, భాస్కర్‌రెడ్డి, కిష్టారెడ్డి, రాజేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, గుండ రంగారెడ్డి, తాండ పాండుగౌడ్, యాదవరెడ్డి, భానుప్రకాశ్‌రావు, రవిందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పరామర్శించారు.

'గ్రంథాలయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి'

ములుగు: గ్రంథాలయ సేవలను విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ శ్రీశైలంయాదవ్ సూచించారు. గ్రంథాలయంలో కుర్చీల కొరత ఉందని తెలుసుకున్న ఎస్‌ఐ బుధవారం లైబ్రేరియన్ రాజుకు 20కుర్చీలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు గంట పాటు గ్రంథాలయంలోని పుస్తకాలను పఠనం చేసి తమ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు.

'చలో సిద్దిపేట'ను విజయవంతం చేయాలి

రాయపోల్: సీపీఎస్ రద్దు కోసం 1న నిర్వహించనున్న ఛలో సిద్దిపేట కార్యక్రమాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, టీపీటీఎఫ్ బాధ్యులు సతీశ్, రామకృష్ణ, నరేశ్, కృష్ణ పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులంతా సామూహిక సెలవుపెట్టి సిద్దిపేటకు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

టీపీటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

కొండపాక: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 1న నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కోరారు. కుకునూరుపల్లిలో బుధవారం ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయేందర్‌రెడ్డి, సత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్‌లో

జగదేవ్‌పూర్: ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టి ప్రత్యక్షంగా పాల్గొనాలని పీఆర్టీయూ జగదేవ్‌పూర్ మండలాధ్యక్షుడు శశిధరశర్మ పిలుపునిచ్చారు. ఆయనవెంట మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు బాల్‌నారాయణ, వెంకట్రామారెడ్డి, దుర్గారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, రవీందర్ తదితరులున్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

కొండపాక: సీపీఎస్ రద్దు కోరుతూ 1న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి బుధవారం కోరారు.

ప్రతి ఉద్యోగి పాల్గొనాలి

ములుగు: పాత పెన్షన్ సాధనకై 1న నిర్వహించనున్న ధర్నాలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సిద్దిరాంరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వారివెంట నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, రమేశ్ తదితరులున్నారు.

మిషన్ భగీరథ భేష్

• మా రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలుచేస్తాం • 'మధ్యప్రదేశ్' ఇంజనీర్ల బృందం కితాబు
• కోమటిబండ సంపు, పెద్దారెడ్డిపేట నీటిశుద్ధి కేంద్రం పరిశీలన



పెద్దారెడ్డిపేట ఇన్‌టెక్ వెల్ నుంచి వచ్చే రా వాటర్ విధానాన్ని పరిశీలిస్తున్న ఇంజనీర్లు

పుల్‌కల్ : ప్రతి పల్లే తాగునీటి తాగునీటి అవసరాలను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మిషన్ భగీరథ' పథకం అద్భుతంగా ఉందని మధ్యప్రదేశ్ ఇంజనీర్ల బృందం కితాబునిచ్చింది. సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామ శివారులో మిషన్ భగీరథ పథకం కింద నిర్మిస్తున్న 'సంగారెడ్డి సెగ్మెంట్' నీటి శుద్ధి కేంద్రాన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వ 'జల్ నిగం' సీనియర్ ఇంజనీర్ ఏకే శ్రీవాస్తవ నేతృత్వంలోని తొమ్మిది మంది ఇంజనీర్ల బృందం బుధవారం పరిశీలించింది. మంజీర బ్యాక్ వాటర్‌లో నిర్మించిన ఇన్‌టెక్ వెల్‌ను వారు పరిశీలించారు. అనంతరం నీటిశుద్ధి కేంద్రంలో నిర్మించిన ఫిల్టర్ బెడ్స్, క్లారిఫ్ల్యూక్లేటర్ 1, 2, ల్యాబ్స్, క్లోరినేషన్ గదులను సందర్శించారు. ఫిల్టర్ బెడ్ల దిగువ భాగంలో ఉపయోగించే ఇసుక, బొగ్గు, గులకరాళ్లు తదితర వాటిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ విజయ్‌ప్రకాశ్‌ను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధ్యప్రదేశ్ జల్ నిగం సీనియర్ ఇంజనీర్ శ్రీవాస్తవ మాట్లాడారు. గ్రామీణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని కేవలం రెండేళ్ల వ్యవధిలోనే మిషన్ భగీరథ పేరుతో తాగునీటిని సరఫరా చేయడం చాలా బాగుందన్నారు. ఈ పథకం తమను ఎంతగానో ఆకట్టుకున్నదని తెలిపారు. పనుల నిర్వహణలో వేగం, నాణ్యత, ప్రమాణాలు కఠినతరంగా ఉన్నాయని కితాబునిచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ లేకుండా పర్యవేక్షించడం అభినందనీయమన్నారు. దేశంలో సగటున ప్రతి మనిషికీ రోజుకు 55 లీటర్ల చొప్పున నీటి కేటాయింపులున్నాయని వెల్లడించారు. అయితే, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో దానిని వంద లీటర్లకు డిజైన్ చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించడం బేషుగ్గా ఉందన్నారు. రాను రాను తాగునీటితో పాటు మనిషికి ఇతర నీటి అవసరాలు కూడా అధికమవుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. అన్నీ శాఖల అధికారుల సమన్వయంతో మిషన్ భగీరథ పథకాన్ని సకాలంలో పూర్తి చేయడం గమనిస్తుంటే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల కృషికి నిదర్శనమన్నారు. ఇదే తరహాలో ఈ పథకాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనూ అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు లేదా వచ్చే ఏడాది జూన్ నాటికల్లా సమృద్ధిగా తాగునీటిని అందించనున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ విజయప్రకాశ్ వివరించారు. మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఇంజనీర్లు పీకే రఘువంశీ, పంకజ్ విజయ్‌వర్గీయ, జీపీ గనోటి, సంజయ్ వాద్వా, శ్యాంవర్మ, ప్రశాంత్ శర్మ, విశాల్ మెప్రా, ప్రదీప్ సిన్హాలు అధ్యయన బృందంలో ఉన్నారు. కాగా, మునిపల్లి మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా పరిశీలించారు. వారి వెంట మెదక్ సెగ్మెంట్ ఈఈ సురేష్, సంగారెడ్డి సెగ్మెంట్ ఈఈ రఘువీర్, జహీరాబాద్ డిప్యూటీ ఈఈ ప్రశాంత్ కుమార్, ఏఈఈ కృష్ణ, ఎల్‌అండ్‌టీ ప్లాంట్ హెడ్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



కోమటి బండ పైలాన్ వద్ద బృందం





లేబోరేటరీ పరికరాలను పరిశీలిస్తున్న ఇంజనీర్లు, పెద్దారెడ్డిపేటలో నీటిశుద్ధి కేంద్రం గురించి వివరిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ విజయ్‌ప్రకాశ్

ఇంటింటికీ తాగునీటి పథకం అద్భుతం

గజ్వేల్: నల్లా ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందించే మిషన్ భగీరథ పథకం భేష్ అని మధ్యప్రదేశ్ ఇంజనీర్ల బృందం సభ్యులు కితాబునిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటిబండలో సంపుహౌజ్‌ను మధ్యప్రదేశ్ ప్రభుత్వ 'జల్ నిగం' సీనియర్ ఇంజనీర్ ఏకే శ్రీవాస్తవ నేతృత్వంలో ఏకే శ్రీవాస్తవ, పీకే రఘువంశీ, పంకజ్ విజయ్‌వర్గీయాలతో కూడిన బృందం బుధవారం పరిశీలించింది. అనంతరం నల్లా ద్వారా నీటిని అందించే విధానాన్ని పరిశీలించేందుకు గిరిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా విధానం, ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేసే విధానాన్ని మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా ఎస్‌ఈ విజయ్‌ప్రకాశ్, గజ్వేల్ ఈఈ రాజయ్యలు వారికి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ ఇంజనీర్ల బృందం మాట్లాడుతూ నల్లా ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందించే పథకం ఆలోచన అద్భుతం అన్నారు. పరిశుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానం గొప్పదన్నారు. ఏ గొప్ప కార్యక్రమమైనా ఎవరో ఒకరు మొదలు పెట్టాలని, ఇంటింటికీ నల్లా ద్వారా నీటిని అందించాలనే కార్యక్రమాన్ని తెలంగాణ సీఎం చేపట్టి, దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తమ రాష్ట్రంలో సైతం ఇంటింటికీ నల్లా ద్వారా నీటిని అందించే విధానాన్ని త్వరలో అమల్లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నీరే మానవ జీవకోటికి ప్రాణాధారం అని, అలాంటి నీటిని ప్రతి ఇంటికీ అందిస్తున్న విధానం అద్భుతమన్నారు. వారి వెంట మిషన్ భగీరథ ఎస్‌ఈ విజయ్‌ప్రకాశ్, ఈఈ రాజయ్య, మధ్యప్రదేశ్ ఏఈలు జీపీ గానోటే, సంజయ్ వాధ్వా, శ్యాంవర్మ, ప్రశాంత్‌శర్మ, విశాల్‌మిశ్రా, ప్రదీప్‌మిశ్రా తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

• న్యాక్ పీర్ టీం చైర్మన్ తనీజా
• హాజరైన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

సిద్ధిపేట టౌన్ : సిద్దిపేట డిగ్రీ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని న్యాక్ పీర్ టీం చైర్మన్ ప్రొఫెసర్ ఎన్‌కే.తనీజా అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో ఉన్న స్థితిగతులపై పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించామని తెలిపారు. యూజీసీ (యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్)కి నివేదిక రూపంలో అందజేస్తామని చెప్పారు.పూర్వ విద్యార్థులు ఇచ్చినటువంటి ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. కళాశాల అభివృద్ధికి వారి తోడ్పాటు అభినందనీయమన్నారు.

పూర్వ విద్యార్థి ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ కళాశాల యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయడానికి సహకారాన్ని అందించాలని న్యాక్ టీంను కోరారు. సాహితీ వేత్తలను, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ప్రజాప్రతినిధులను, అధికారులను, మేధావులను అందించిన చరిత్ర కళాశాలదన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో తాము చదువుకున్న రోజులను మరువలేమని, ఇక్కడ చదువుకుని ఈ స్థాయిలో ఉన్నామని చెప్పారు. కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. కళాశాల పూర్వ విద్యార్థి సంఘం చైర్మన్ పాపయ్య మాట్లాడుతూ కళాశాల గొప్ప వ్యక్తులను అందించిందన్నారు. కళాశాల అభివృద్ధిలో తాము ముందుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఈ కళాశాలలోనే మంచి నడవడికను, జ్ఞానాన్ని నేర్చుకున్నానని తెలిపారు. అధ్యాపకులు నేర్పిన క్రమశిక్షణతోనే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం మాట్లాడుతూ తన జన్మనిచ్చిన తల్లి తర్వాత అంతే గొప్ప స్థాయిలో కళాశాలను భావిస్తానని చెప్పారు. కళాశాల అభివృద్ధిలో ఎప్పుడు ముందుంటానని చెప్పారు. మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ శ్రీరాములు, పద్మాదేవి, సురేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, డాక్టర్ రవిందర్‌రెడ్డి, శర్మ, హరికృష్ణ, గోపాలసుదర్శనం, డాక్టర్ రవిబాబు, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో ఉన్న రోజులను గుర్తు చేసుకుంటున్న ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్







సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, హాజరైన ప్రముఖులు, కళాశాల మిత్రులతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

సిద్దిపేట డిగ్రీ కళాశాలను పరిశీలించిన న్యాక్ టీం

కళాశాల ఔన్నత్యాన్ని వివరించిన ప్రిన్సిపాల్

యూజీసీ న్యాక్ పీర్ టీం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం పరిశీలించారు. కళాశాల గ్రేడ్ నిర్ధారించడం కోసం యూజీసీ నాక్ పీర్ కమిటీ చైర్మన్, ఉత్తర ప్రదేశ్‌లోని చౌదరి చరణ్ సింగ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్‌కే.తనీజా, తమిళనాడులోని జయరాజ్ అన్నపకీయం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.నిర్మల సందర్శించారు. మొదటగా కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం నాక్ పీర్ టీంకు స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కళాశాల ఔన్నత్యాన్ని వివరించారు. తర్వాత కళాశాలలో వివిధ సబ్జెక్టు విభాగాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అధ్యాపకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయాన్ని విద్యార్థులు వినియోగించుకుంటున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాన్ని సందర్శించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి చేస్తున్న కృషిని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కొక్కొండ ప్రభువు నాక్ పీర్ టీంకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చె ందిన అధ్యాపకులు డాక్టర్ రమేశ్‌బాబు, అయోధ్యరెడ్డి, చెప్పెల హరినాథశర్మ, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అరచేతిలో ప్రపంచం

- సమగ్ర సమాచారమంతా స్మార్ట్‌ఫోన్‌లో
- ఇంటర్నెట్ కేంద్రాల్లో వ్యాపారం ఢమాల్
- మూతపడుతున్న షాపులు

సిద్దిపేట కల్చరల్: పెద్ద నగరాల నుంచి చిన్న పట్టణాల వరకు యువతను కనెక్ట్ చేసిన అడ్డా సైబర్ కేఫ్. ఇంటర్నెట్ రాకతో ప్రపంచం చిన్నదిగా మారిపోయింది. ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లో తెలిసిపోతోంది. బ్యాంకుల నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు అన్నీ ఆన్‌లైన్ కావడంతో ఏ పనికైనా ఇంటర్‌నెట్ కేంద్రాలతో అవసరమేర్పడింది. ప్లేన్ టికెట్స్ నుంచి సినిమా టికెట్స్ వరకు అన్ని ఇంటర్‌నెట్‌తో ముడిపడిపోయాయి. దీంతో యువతే కాకుండా సామాన్యులు సైతం తమ పనుల నిమిత్తం ఇంటర్‌నెట్ కేంద్రాలకు పరిగెత్తారు. ఏ సైబర్ కేఫ్‌ను చేసినా సందడిగా కనిపించేవి. కానీ ఇదంతా గతం ప్రస్తుతం ఇంటర్‌నెట్ కేంద్రాలు వెలవెలబోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల రూపంలో అరచేతిలోనే అన్నీ పనులను చేసుకుంటున్నారు. ఫలితంగా ఇంటర్నెట్ బ్రౌజింగ్ కేంద్రాలు కనుమరుగైపోతున్నాయి. వ్యాపారం సరిగ్గా నడవకపోవడంతో మూసివేస్తున్నారు.

కళతప్పిన ఇంటర్నెట్ కేంద్రాలు

సిద్దిపేట పట్టణంలో 20కి పైగా ఇంటర్నెట్ బ్రౌజింగ్ కేంద్రాలు ఉండేవి. నేడు స్మార్ట్‌ఫోన్‌ల హవా నడుస్తుండడంతో 14కు పైగా ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేశారు. మిగతా కేంద్రాలు కూడా వినియోగదారులు రాకపోవడంతో వెలవెలబోతున్నాయి. వేరే దారి లేక తప్పనిసరిగా కొందరు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్‌లు వచ్చినపుడు మాత్రమే ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయి. గతంలో ఉదయం నుంచి మొదలు రాత్రి వరకు వినియోగదారులతో కళకళలాడేవి. ప్రస్తుతం పలు టెలికం కంపెనీలు పోటీ పడి 2 జీ, 3 జీ, 4 జీ పేరుతో మొబైల్ డాటా ప్యాకేజీలు అందుబాటు ధరలోనే అందిస్తుడడంతో యువత, ఉద్యోగులు వారికి కావాల్సిన సమాచారాన్ని క్షణాల్లో పొందుతున్నారు. ఇంటర్నెట్ కేంద్రాలకు వెళ్లడమే మానేశారు. ఒక వేళ వెళ్లిన తమ మెయిల్ నుంచి ప్రింట్ తీసుకోవడానికి మాత్రమే వస్తున్నారు. మరికొందరు ఆన్‌లైన్ చెల్లింపులు ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్స్ కోసం వెళ్తున్న పరిస్థితి కనబడుతుంది.

స్మార్ట్‌ఫోన్‌తో అన్నీ అందుబాటులోకి

రోజు రోజుకు మారుతున్న సాంకేతికతో పాటు స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరిగిపోతూనే ఉంది. డిగ్రీ, పీజీ, ఉన్నత చదువులు చదివే విద్యార్థుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు ఈ స్మార్ట్‌ఫోన్‌లను వినియోగిస్తున్నారు. చాట్ చేస్తూ, వాయిస్, వీడియో కాల్స్ చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ ద్వారా సమాజంలో జరుగుతున్న సమాచారంతో పాటు ఆన్‌లైన్ ద్వారా సినిమాలు, పాటలు, క్రీడలను వీక్షిస్తున్నారు. అంతేగాక నెట్ బ్యాంకింగ్, గ్యాస్ బుకింగ్, పేటీయం, అమెజాన్, ఫ్లిప్ కార్ట్, ఆన్‌లైన్‌లోనే టికెట్ల బుకింగ్ తదితర సదుపాయాలతో సౌకర్యాలను పొందుతున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే అసైన్‌మెంట్‌ను కూడా సెల్ ఫోన్ ద్వారా గూగల్ సెర్చ్ చేసే స్థాయికి వచ్చారు.

మరో దారిలేక వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాం



15 సంవత్సరాల క్రితంతో పోల్చుకుంటే సాంకేతికంగా ఎంతో మార్పు వచ్చింది. గంట సేపు వినియోగదారుడు ఇంటర్నెట్ బ్రౌజింగ్ చేస్తే రూ.30 తీసుకునేవాళ్లం. నేడు రూ.15 ఉన్నా ఎవరు రావడం లేదు. గతంలో వన్ ఎంబీ స్పీడుతో పది కంప్యూటర్లకు షేర్ చేసేవాళ్లం. నేడు పది ఎంబీపీఎస్ ఇచ్చిన నెట్‌వేగం లేదంటున్నారు. గతంలో రోజుకు 80 మంది బ్రౌజింగ్‌కు వచ్చేవారు. నేడు 10 మంది కూడా రావడం లేదు. జియో వచ్చాక పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఈ వ్యాపారంలోనే 15 సంవత్సరాల పైగా ఉన్నాం. ఆన్‌లైన్‌లో ఆధార్ నమోదు, టీఎస్పీఎస్సీ, ఎంసెట్ తదితర నమోదు ప్రక్రియను కొనసాగిస్తూ షాపు ను నడుపుతున్నాం. నాడు రిజల్ట్ కోసం విద్యార్థులు గంటల తరబడి క్యూలో నిలబడి వేచి చూసేవాళ్లు. నేడు కనీసం ఒక్కరు కూడా రావడం లేదు.

స్మార్ట్‌ఫోన్‌తో ఎన్నో పనులు



స్మార్ట్‌ఫోన్‌లు వచ్చాక చాలా పనులు ఆన్‌లైన్ ద్వారానే జరుగుతున్నాయి. ఉద్యోగ నోటిఫికేషన్లు, విద్యాపరంగా ఏమైనా అనుమానాలుంటే గూగుల్‌లో అనుమానాలను నివృత్తి చేసుకుంటున్నాం. అంతేగాక ఇంటిపన్ను, విద్యుత్ బిల్లు మొదలైనవి చెల్లిస్తున్నాం. ఆన్‌లైన్‌లో వివిధ వస్తువులు కొనుగోలు చేస్తున్నాం. స్మార్ట్ ఫోన్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడంతో, ఇంటర్నెట్ సెంటర్లకు వెళ్లే సమస్య తప్పింది.

ప్రవళిక, డిగ్రీ విద్యార్థిని, సిద్దిపేట





స్మార్ట్ ఫోన్‌లో ఇంటర్‌నెట్ వినియోగిస్తున్న యువతులు, సిద్దిపేట ఇంటర్‌నెట్ కేంద్రంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ఫోన్..మినీ కంప్యూటర్



స్మార్ట్‌ఫోన్ మినీ కంప్యూటర్‌లా పనిచేయడం వల్ల ఆన్‌లైన్ సేవలన్నీ అరచేతిలో అందుతున్నాయి. గతంలో బంధువుల క్షేమ సమాచారాలు తెలుసుకోవాలంటే ఉత్తరాల ద్వారా తెలిసేది. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో పలు యాప్‌ల ద్వారా నేరుగా మాట్లాడుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఎక్కడ చూసినా స్మార్ట్‌ఫోన్‌లోనే అన్ని సేవలు లభిస్తున్నాయి.

సౌందర్య, డిగ్రీ విద్యార్థిని, సిద్దిపేట



కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మించే పాములపర్తి చెరువు

కొండపోచమ్మా..నీవే దిక్కు!

- బ్యాంకు రుణాలు చెల్లించని రైతులు
- పరిహారం తీసుకుని బ్యాంకు ముఖం చూడరు
- రూ.7.50 కోట్ల రుణాల రికవరీ అంతేనా ?
- తలలు పట్టుకున్న గ్రామీణ వికాస్ బ్యాంక్ అధికారులు

మర్కుక్ : కొండపోచమ్మ ప్రాజెక్టు కోసం భూముల సేకరణ చేపట్టడం బ్యాంకర్ల పాలిట శాపంగా మారింది. ఆయా గ్రామాల రైతులకు రుణాలు ఇచ్చిన బ్యాంకర్లు అవి ఎలా వసూలు చేసుకోవాలో తెలియక తల పట్టుకుంటున్నారు. భూములు పోయిన తర్వాత రైతుల రుణ బకాయిలు ఎలా రాబట్టుకోవాలని అర్థంకాని పరిస్థితిల్లో కొట్టుమిట్టాడుతున్నారు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్, ములుగు మండలాల్లో ప్రాజెక్ట్ ముంపు గ్రామాల పరిధిలో రైతులకు అప్పు ఇచ్చిన బ్యాంకుల అవస్థ ఇది.

కొండపోచమ్మ ప్రాజెక్ట్ కోసం మండలంలోని పాములపర్తి చెరువును ఎంపిక చేసుకున్నారు. ఇందులో ప్రధానంగా ములుగు మండలంలోని మామిడ్యాల, బైలింపూర్, తానేదార్‌పల్లి, తాండా, గ్రామాలతో సహా వ్యవసాయ భూములు కూడా ముంపునకు గురవుతున్నాయి. మర్కుక్ మండలంలోని పాములపర్తి, మర్కుక్ గ్రామాల్లోని వ్యవసాయ భూములు ముంపుకు గురవుతున్నాయి. అయితే ఈ గ్రామాలన్నీ గౌరారం గ్రామీణ వికాస్ బ్యాంక్ పరిధిలోకి వస్తాయి. బ్యాంకు ఏర్పాటైనప్పటి నుంచి ఇక్కడి రైతులకు, మహిళా సంఘాలకు, ఇతర స్వయం ఉపాధి పథకాలకు ఈ బ్యాంకు ద్వారానే లావాదేవీలు కొనసాగుతున్నాయి. మామిడ్యాల, బైలింపూర్, తానేదార్‌పల్లి, తాండా గ్రామాలకు సంబంధించిన 527 మంది ఖాతాదారులు ఉన్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం రూ.5.5కోట్ల రుణాలు రైతులకు అందజేశారు. అదే విధంగా పాములపర్తి, మర్కుక్ గ్రామాలకు సంబంధించి 582 రుణ ఖాతాలు ఉండగా రూ. 2.08 కోట్లు బకాయిలు ఉన్నాయి. సాధారణంగా పంట రుణాలు ఇచ్చే సందర్భంలో బ్యాంకర్లు పట్టాదార్ పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు, సెక్యూరిటీ పేరిట తమ వద్ద ఉంచుకొని రుణాలు ఇస్తుండడం సర్వసాధారణం. ఇదే విధంగా ముంపు రైతుల భూముల పాసుపుస్తకాలన్నీ బ్యాంకులలో ఉన్నాయి. అయితే ముంపు భూముల సేకరణ ప్రక్రియ వేగవంతం కావాలనే ధోరణిలో రెవెన్యూ యంత్రాంగం ఆయా రైతుల భూములను బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా ఒక డ్రైవ్ మాదిరిగా చకచకా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఆయా రైతులకు పరిహారం చెక్కులను ఎకరానికి రూ.12 లక్షల చొప్పున అందజేశారు. చెక్కులు తీసుకున్న రైతులు తాము బకాయిలు ఉన్న బ్యాంకుల జోలికి వెళ్లకుండా ఇతర బ్యాంకులలో డిపాజిట్ చేస్తున్నారు. ఈ అంశమే బ్యాంకర్లను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. భూములు ప్రాజెక్ట్‌లో పోయి పరిహారం రైతుల చేతిలో పడితే తమ బ్యాంకులో రైతుల పేరిట ఉన్న దాదాపు ఏడున్నర కోట్ల రుణ బకాయిల పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఏమీ పాలుపోని స్థితిలో బ్యాంకర్లు తలలు పట్టుకుంటున్నారు. ఇక మాకు కొండపోచమ్మే దిక్కు అని అమ్మవారిపై భారం వేసి చూస్తున్నారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సన్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘సంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అస్సాం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్



10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) ఫ్లై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డి బ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహాల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముఖేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తలాల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన ఛైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణబీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్మృతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.వి.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అస్సాం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా



32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియా

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నౌరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) పోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహాన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జాట్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టులకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మెన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపొడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
